



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 332 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 6 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :332 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 6 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## కొందరికి డబ్బున్నా పేదలను ఆదుకునేందుకు మనసు రాదు

- ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనకు పీ-4 కార్యక్రమం
- ఈ నెల 19 నుంచి అమలు చేయనున్నట్లు సీఎం వెల్లడి
- పేద కుటుంబాలకు చేయూతనివ్వనున్న 'మార్గదర్శులు'
- తాను 250 కుటుంబాలను దత్తత తీసుకున్నానన్న చంద్రబాబు
- కార్యక్రమంలో బిల్ గేట్స్, వేదాంత వంటి సంస్థల భాగస్వామ్యం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనకు చేపట్టిన పీ-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్) కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యమని, ఈ కార్యక్రమం ఈ నెల 19 నుంచి అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సచివాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు.సీఎం మాట్లాడుతూ, మార్గదర్శుల ఎంపికలో ఎవరినీ బలవంతం చేయకుండా స్వచ్ఛందంగా జరగాలని సూచించారు. "మార్గదర్శుల చిన్న సాయం పేదలకు కొండంత అండగా ఉంటుంది. బంగారు కుటుంబాలకు భావోద్వేగ బంధం, చేయూత అవసరం" అని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత వంటి సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని, ప్రజల ఆస్తిగా 'జీరో పావర్టీ మిషన్' అమలు చేస్తున్నామని చెప్పారు.ఇప్పటివరకు 9,37,913 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు, 1,03,938 మందిని మార్గదర్శులుగా ఎంపిక చేసినట్లు సీఎం తెలిపారు. 10 లక్షల కుటుంబాల అవసరాలను 11 ప్రశ్నల ద్వారా ఏఐ సాయంతో విశ్లేషించగా, 31% మంది ఉద్యోగ అవకాశాలు, 22% మంది వైద్య చికిత్స, 9% మంది చిన్న వ్యాపారాల విస్తరణకు సాయం కోరినట్లు వెల్లడించారు. గ్రామాలు, మండలాల వారీగా దత్తత కార్యక్రమంలో పాల్గొనేందుకు పలువురు ముందుకొ స్తున్నారని, తాను 250 కుటుంబాలను దత్తత తీసుకు న్నానని, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చంద్రబాబు వివరించారు.కొందరు మంచి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తుంటారని అన్నారు. మరికొందరు డబ్బు ఉన్నా పేదలను ఆదు కునేందుకు మనసు రాదని అన్నారు. ఇంకొందరికి మనసు ఉన్నా సేవా కార్యక్రమాలు చేసేందుకు తగిన సమయం ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. అటు వంటి వారిని గుర్తించి మార్గదర్శనం చేయాలని అధికా రులకు సూచించారు. నేడు బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి అవ్వొచ్చని అన్నారు.

## ఏపీ బలంగా పుంజుకుంటోంది... ఈ వసూళ్లే నిదర్శనం

- జూలైలో రికార్డు స్థాయిలో రూ.3,803 కోట్ల జీఎస్టీ వసూళ్లు
- గత ఏడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధి నమోదు అని లోకేశ్ వెల్లడి
- దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు అని వివరణ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళు సరికొత్త రికార్డు సృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర్ణిస్తున్నారు.
ఈ సదస్సు ద్వారా సౌర, పవన విద్యుత్ తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. స్వనీతి ఇనిషియేటివ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ)

వివరాలు 2లో..

## 24 గంటల్లో భారత్‌పై మరిన్ని సుంకాలు పెంచుతాం

### ట్రంప్ మరోసారి బెదిరింపులు



పెన్ పవర్ డెస్క్: ఇప్పటికే భారత దిగుమతులపై 25 శాతం వాణిజ్య సుంకాలు విధించిన ట్రంప్.. ఇండియాకు మరో షాక్ ఇచ్చాడు. భారత్?పై వచ్చే 24 గంటల్లో వాణిజ్య సుంకాలను గణనీయంగా పెంచుతామని బిగ్ బాంబ్ పేల్చాడు. మంగళవారం (ఆగస్ట్ 5) CNBCకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్యా నుంచి భారత్

వివరాలు 2లో..

## జీవితంలో నేను రెండుసార్లు కంటతడి పెట్టుకున్నా

- తాను అమ్మను చూడలేదన్న వెంకయ్యనాయుడు
- ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెల్లడి
- భాష విషయంలో నాయకులు హుందాగా వ్యవహరించాలని హితవు

వివరాలు 2లో..



## అది భారత్ హక్కు.. వద్దని చెప్పడానికి మీరేవరూ..? ట్రంప్ బెదిరింపులపై రష్యా సీరియస్

- భారత్ పై ట్రంప్ హెచ్చరికల వేళ.. రష్యా కీలక ప్రకటన
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ట్రంప్ హెచ్చరిక
- భారీగా సుంకాలు పెంచుతామని వార్నింగ్
- భారత్‌కు మద్దతుగా నిలిచిన రష్యా
- భాగస్వాములను ఎంచుకునే హక్కు ప్రతి దేశానికీ ఉంటుందని స్పష్టీకరణ
- ట్రంప్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం
- అమెరికా, ఐరోపా దేశాలూ రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని వెల్లడి



వివరాలు 2లో..

## ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- ఈ నిర్ణయంతో జాతీయ సమగ్రత బలపడిందని వెల్లడి
- కశ్మీర్‌లో ఐక్యత, సమానత్వం పెరిగాయన్న పవన్
- 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం
- అభివృద్ధి దిశగా జమ్మూకశ్మీర్, లడఖ్ పయనం

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వయంప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఐక్యత, సమానత్వాన్ని బలోపేతం

వివరాలు 2లో..



## జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచింది

- ప్రజా సంక్షేమాన్ని జగన్ ఏనాడూ పట్టించుకోలేదన్న రామానాయుడు
- సాక్షిలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- టిడ్కో ఇళ్లపై రుణం తీసుకుని జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాలకొల్లులో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... కక్షలు, అక్రమ కేసులు, దాడులు, విధ్వంస పాలన తప్పితే ప్రజా సంక్షేమాన్ని జగన్ ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. పాలకొల్లు వైసీపీ నేతలు క్రికెట్ బెట్టింగ్ లో దొరికినా, వారి అక్రమ సంపాదన వెలుగు చూసినా సాక్షి దినపత్రికలో ఎందుకు ప్రచురించలేదని రామానాయుడు ప్రశ్నించారు. తాను బాధ్యతతో పని చేస్తుంటే... సాక్షి దినపత్రికలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని

వివరాలు 2లో..

## రూ.17 వేల కోట్ల లోన్ ఫ్రాడ్ కేసు... అనిల్ అంబానీపై ఈడీ ప్రశ్నల వర్షం

- ఈడీ విచారణకు హాజరైన రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ
- యెస్ బ్యాంక్ రుణాల కేసులో గంటల తరబడి విచారణ
- రూ.17,000 కోట్ల నిధుల మళ్లింపు, మోసంపై ప్రధాన ఆరోపణలు
- డొల్ల కంపెనీల ద్వారా నిధులు మళ్లించారా అనే కోణంలో దర్యాప్తు
- ఇటీవల ముంబై, ఢిల్లీ కార్యాలయాల్లో ఈడీ సోదాలు
- సీబీఐ కూడా రంగంలోకి దిగడంతో కేసులో ఉత్కంఠ

వివరాలు 2లో..



## అసలైన భారతీయుడెవరో న్యాయమూర్తులు నిర్ణయించరు

- రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్పందన
- ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి విధి అని స్పష్టీకరణ
- తన సోదరుడికి సైన్యం పట్ల అత్యంత గౌరవం ఉందని వెల్లడి
- పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేసిన ప్రియాంక



పెన్ పవర్ డెస్క్:ఎవరు నిజమైన భారతీయుడో, ఎవరు కాదో న్యాయమూర్తులు నిర్ణయించరని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా స్పష్టం చేశారు. తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మంగళవారం ఈ విధంగా స్పందించారు. పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, అయితే పౌరుల

వివరాలు 2లో..

## జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

- ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా బాధ్యతలు
- బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా గవర్నర్‌గా సేవలు
- సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రిగా పదవులు
- రైతు సమస్యలపై ప్రభుత్వ విధానాలను తరచూ విమర్శించిన నేత
- కాంగ్రెస్, జనతాదళ్, బీజేపీ వంటి పలు పార్టీలలో పనిచేసిన అనుభవం

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ఆ పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి 'మసే'

తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించింది. దీనిపై మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు వివరించారు. 2016లో మొదలయిన ప్రాజెక్టులను 2019లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చామని కేసీఆర్ చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రమాదంలో ప్రాజెక్టు పడిందని అనేక సంస్థలు విచారణ చేసి నివేదికలు ఇచ్చాయని, డిజైన్, ఆపరేషన్, మెయిన్ టెనెన్స్ లో లోపాలున్నాయని గుర్తించాయని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ను నియమించామన్నారు. 14.03.2024 న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ను ఏర్పాటు చేశామని రేవంత్ తెలిపారు.

**అసెంబ్లీ సమావేశాల్లో...**

665 పేజీల కమిషన్ నివేదికను మంత్రివర్గ సమావేశంలో ఆమోదించామన్న రేవంత్ రెడ్డి ఊరు మార్చి, పేరు మార్చి, అక్రమాలకు పాల్పడిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కూలిపోయిందని, దీనికి బాధ్యులైన ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రమేయం పై కమిషన్ నివేదికలో చర్చజరిగిందన్నారు. ఈ కమిషన్ రిపోర్టును అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి అందరి అభిప్రాయాలను తెలుసుకోవాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించామన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కమిషన్ నివేదికపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాసనసభ సమావేశాల్లో అందరి అభిప్రాయాలను తెలుసుకుంటామని చెప్పారు.

**పునాదుల్లోనే లోపాలు...**

తొలుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో చాలా లోపాలున్నాయని ఎన్డీఎస్ఏ చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో పేర్కొందని అన్నారు. డిజైన్, ప్రాజెక్టు నిర్వహణ, నిర్మాణంలో లోపాలున్నాయని కమిషన్ చెప్పిందన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పునాదుల్లోనే లోపాలున్నాయని తెలిపింది. రుణాలు తీసుకొచ్చే విషయంలోనూ గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెప్పారు. ప్రజాధనాన్నికాంట్రాక్టరుకు కట్టబెట్టడానికి ప్రాజెక్టు అంచనాలను రివైజ్ చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసిందని తెలిపారు. రాజకీయ కక్షలు కాదని, వ్యక్తిగత కక్షలుకు తావివ్వకుండానే కమిషన్ నివేదికను చర్చకు పెట్టడం జరిగిందన్నార.

**అధిక వడ్డీలకు రుణాలను తెచ్చి...**

అధిక వడ్డీలకు ఎనభై నాలుగు వేలకోట్ల రూపాయలను రుణాలుగా తెచ్చారన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చడంలో కేసీఆర్ దే కీలక పాత్ర అని కమిషన్ తేల్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం లేదని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తెలిపింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తొమ్మిది సార్లు హరీశ్ రావు పేరు ప్రస్తావించారన్నారు. జలవనరుల కోసమే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజాధనం దుర్వినియోగం చేయడంపైనే పీసీ ఘోష్ కమిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతెలిపారు. భారీ స్థాయిలో అవినీతి జరిగిందని కమిషన్ తేల్చిందని భట్టి విక్రమార్క తెలిపారు.

# అది భారత్ హక్కు.. వద్దని చెప్పడానికి మీరేవరూ..?

# ట్రంప్ బెదిరింపులపై రష్యా సీరియస్

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేయడంపై రష్యా తీవ్రంగా స్పందించింది. ఈ వివాదంలో భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించింది. సార్వభౌమ దేశాలు తమ వాణిజ్య భాగస్వాములను ఎంచుకునే హక్కును కలిగి ఉంటాయని, దానిని ఎవరూ ప్రశ్నించలేరని స్పష్టం చేసింది. రష్యా అధ్యక్షుడి ప్రెస్ సెక్రటరీ డిమిత్రి పెస్కోవ్ మంగళవారం ఈ విషయంపై మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశించి అమెరికా చేస్తున్న బెదిరింపులను తాము గమనిస్తున్నామని, అయితే వాటిని చట్టబద్ధమైనవిగా పరిగణించబోమని ఆయన తెలిపారు. ప్రతి దేశం తమ ప్రయోజనాలకు అనుగుణంగా వాణిజ్య భాగస్వాములను ఎంచుకునే హక్కు ఉంటుందని రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ 'టాస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నొక్కిచెప్పారు.

**ట్రంప్ ఆరోపణలు ఇవే...**

రష్యా నుంచి భారత్ భారీ మొత్తంలో చమురు కొనుగోలు చేస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలా కొన్న చమురును బహిరంగ మార్కెట్‌లో అమ్మి లాభాలు గడిస్తోందని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. "ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధ యంత్రం వల్ల ఎంత మంది చనిపోతున్నారనే దాని గురించి వారు పట్టించుకోవడం లేదు. అందుకే భారత్ అమెరికాకు చెల్లించే సుంకాలను గణనీయంగా పెంచుతాను" అని ఆయన హెచ్చరించారు.

ఘాటుగా బదులిచ్చిన భారత్

ట్రంప్ హెచ్చరికలపై భారత ప్రభుత్వం సోమవారమే తీవ్రంగా స్పందించింది. రష్యా చమురు కొనుగోలు విషయంలో అమెరికా తమను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని, అర్థరహితమని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. దేశ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్ సంక్షోభం తర్వాత సాంప్రదాయ ఇంధన వనరులు యూరప్ కు మళ్లడంతోనే తాము రష్యా నుంచి దిగుమతులు ప్రారంభించామని గుర్తుచేసింది. తమను విమర్శిస్తున్న దేశాలే రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని భారత్ ఎత్తిచూపింది.

ఐరోపా సమాఖ్య (ఈయూ) 2024లో రష్యాతో 67.5 బిలియన్ యూరోల వస్తు వాణిజ్యం చేసిందని, 2023లో 17.2 బిలియన్ యూరోల సేవల వాణిజ్యం జరిపిందని తెలిపింది. ఇది రష్యాతో భారత్ జరిపిన వాణిజ్యం కంటే చాలా ఎక్కువని పేర్కొంది. మరోవైపు, అమెరికా కూడా తన అణు పరిశ్రమ కోసం రష్యా నుంచి యురేనియం, ఎలక్ట్రిక్ వాహనాల కోసం పల్లాడియం, ఎరువులు, రసాయనాలు దిగుమతి చేసుకుంటోందని వివరించింది. ఈ నేపథ్యంలో తమను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని భారత్ తేల్చిచెప్పింది.

# జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సీనియర్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ (79) కన్నుమూశారు. దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసి ఆయన దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు. 1960వ దశకంలో మీరట్‌లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సత్యపాల్ మాలిక్, ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలోనే గడిపారు. ఉత్తరప్రదేశ్ శాసనసభ్యుడిగా, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, పర్యాటక శాఖ సహాయ మంత్రిగా పలు ఉన్నత పదవులను ఆయన అలంకరించారు. కాంగ్రెస్, జనతాదళ్, బీజేపీ వంటి పలు పార్టీలలో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన, చరిత్రాత్మకమైన ఘట్టం జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసిన కాలం. 2018 నుంచి 2019 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. ఆయన హయాంలోనే కేంద్ర ప్రభుత్వం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. కశ్మీర్‌కు గవర్నర్‌గా వ్యవహరించిన సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రశంసలతో పాటు విమర్శలను కూడా ఎదుర్కొన్నాయి.

జమ్మూకశ్మీర్‌తో పాటు బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా సత్యపాల్ మాలిక్ గవర్నర్‌గా సేవలందించారు. గవర్నర్ పదవిలో ఉన్నప్పటికీ,

ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతుల హక్కుల కోసం ఆయన తరచూ గళం విప్పేవారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను బహిరంగంగా విమర్శించి సంచలనం సృష్టించారు. తన చివరి రోజుల్లో క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, సామాజిక న్యాయం, బడుగు వర్గాల సంక్షేమంపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ మార్గనిర్దేశం చేశారు.

# రూ.17 వేల కోట్ల లోన్ ఫ్రాడ్ కేసు... అనిల్ అంబానీపై ఈడీ ప్రశ్నల వర్షం

ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ గ్రూప్ (ఆర్ఏఏజీఏ) ఛైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. రూ.17 వేల కోట్ల బ్యాంకు రుణాల మళ్లింపు, మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించిన కేసులో అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. "తీసుకున్న రుణాలను డొల్ల కంపెనీలకు మళ్లించారా?", "నిధులు ఏవైనా రాజకీయ పార్టీలకు చేరాయా?", "అధికారులకు లంచాలు ఇచ్చారా?" వంటి కీలక ప్రశ్నలను ఈడీ అధికారులు సంధించినట్టు సమాచారం. గత దశాబ్ద కాలంగా అనిల్ అంబానీ తన గ్రూప్ కంపెనీలు తీసుకున్న రుణాలను వాటి అసలు ప్రయోజనాలకు కాకుండా ఉద్దేశపూర్వకంగా పక్కదారి పట్టించారనే ఆరోపణలపై ఈడీ దృష్టి సారించింది. ఈ కేసులో రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ కమ్యూనికేషన్స్ వంటి పలు కంపెనీలు ఉన్నాయి. ముఖ్యంగా 2017 నుంచి 2019 మధ్య యెస్ బ్యాంక్ నుంచి తీసుకున్న సుమారు రూ. 3,000 కోట్ల రుణాల మళ్లింపు ఒక అంశం కాగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన రూ. 14,000 కోట్లకు పైగా భారీ మోసం మరో కీలక అంశంగా ఉంది.

ఈ కేసు దర్యాప్తులో భాగంగా గత వారం ఈడీ అధికారులు ముంబై, ఢిల్లీలోని అనిల్ అంబానీకి సంబంధించిన పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున పత్రాలు, హార్డ్ డ్రైవ్‌లు, ఇతర డిజిటల్ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. యెస్ బ్యాంక్ రుణ మోసం కేసులో మనీలాండరింగ్

కోణంలో మొదలైన ఈ దర్యాప్తు, ఇప్పుడు మరింత విస్తృతంగా మారింది. బ్యాంకు నిధులను డొల్ల కంపెనీల ద్వారా మళ్లించి, రిలయన్స్ గ్రూప్ సంస్థలు దుర్వినియోగం చేశాయా అనే దానిపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఇదే సమయంలో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కూడా అనిల్ అంబానీ గ్రూపులోని ఇతర కంపెనీలపై తనదైన శైలిలో విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. కాగా, అనిల్ అంబానీ విచారణను అధికారులు కెమెరాల్లో రికార్డ్ చేస్తున్నారని, విచారణ సమయంలో న్యాయవాదిని అనుమతించలేదని నివేదికలు చెబుతున్నాయి.

# జీవితంలో నేను రెండుసార్లు కంటతడి పెట్టుకున్నా

తన జీవితంలో తాను కేవలం రెండుసార్లు కంటతడి పెట్టుకున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తాను తన అమ్మను చూడలేదని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. రెండోది, తనను బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి ఉప రాష్ట్రపతిని చేసినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తనకు రాజకీయాల నుంచి వైదొలగడం ఇష్టం లేదని ఆయన తెలిపారు. ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి తాను ఇప్పటి వరకు బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెంకయ్యనాయుడు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్ అయిన తర్వాత యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. సీనియర్ సంపాదకులు ఇనగంటి వెంకట్రావు రాసిన 'విలీనం-విభజన-మన ముఖ్యమంత్రులు' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకాన్ని నేట

యువత తప్పనిసరిగా చదవాలని ఆయన సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పాలన, వారి గురించి అన్ని వివరాలు తెలుస్తాయని చెప్పారు. వ్యూస్ కోసం మనం న్యూస్ రాయకూడదని అన్నారు. మన అభిప్రాయాలను పంచుకోవడానికి కాలమ్స్ ఉన్నాయని చెప్పారు. భాష విషయంలో నాయకులు చాలా హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. పాత్రికేయంలో కూడా భాష చాలా ముఖ్యమని చెప్పారు.

# ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ చట్టం రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా (జమ్మూకశ్మీర్, లడఖ్) విభజించారు. ఈ ఆరో వార్షికోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమానత్వాన్ని పెంపొందించిందని, జాతీయ సమగ్రతను మరింత బలపరిచిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని ఆయన నొక్కి చెప్పారు. అధికారిక గణాంకాల ప్రకారం, 2019 నుంచి ఇప్పటివరకు ఆ ప్రాంతంలో సుమారు 5,600 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు

వచ్చాయని, మరో 66,000 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామాలు కశ్మీర్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు రాజ్యసభలో 125-61, లోక్‌సభలో 370-70 ఓట్ల తేడాతో భారీ మెజారిటీతో ఆమోదం లభించింది. ఈ నిర్ణయం దేశ సమైక్యతను, రాజ్యాంగ సమగ్రతను కాపాడటానికి తీసుకున్న సాహసోపేతమైన చర్యగా పవన్ కల్యాణ్ వంటి నేతలు అభివర్ణిస్తున్నారు.

# జగన్ హయాంలోనే రెడ్ బుక్ రాజ్యాంగం నడిచింది

- మొదటి పేజీ తరువాయి

దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో వివిధ శాఖల నుంచి రూ. 430 కోట్ల పనులు తన నియోజవర్గంలో జరుగుతున్నాయని చెప్పారు. టిడ్కో గృహాల ప్రారంభోత్సవ సభలో స్టేజిపై నుంచి తమను గెంటివేసినప్పుడు సాక్షి పత్రిక ఏమైందని మండిపడ్డారు. తమపై దాడులు చేసి తమపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర వైసీపీదని అన్నారు. తాము నిర్మించిన ఒక్కో టిడ్కో ఇంటిపై రూ. 3.65 లక్షల రుణం తీసుకుని గత జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు.

# 24 గంటల్లో భారత్‌పై మరిన్ని సుంకాలు పెంచుతాం

- మొదటి పేజీ తరువాయి

చమురు కొనుగోలు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు ట్రంప్.

భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని, ఆ దేశంతో వ్యాపారం చాలా కష్టంగా మారిందన్నారు. భారత్ విధించే సుంకాలు చాలా ఎక్కువగా ఉంటాయని.. అందుకే మేం వారితో ఎక్కువ వ్యాపారం చేయమని చెప్పారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని అవకాశంగా మల్చుకుని రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేసి వ్యాపారం చేస్తోన్న ఇండియాపై వచ్చే 24 గంటల్లో వాణిజ్య సుంకాలను గణనీయంగా పెంచుతామని ప్రకటించాడు. ఉక్రెయిన్?తో మూడేళ్లుగా యుద్ధం చేస్తోన్న రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తే సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రపంచ దేశాలను హెచ్చరించారు. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోని భారత్.. రష్యా నుంచి అలాగే చమురు దిగుమతి చేసుకుంటోంది. తమ మాట వినని ఇండియాపై కోపం పెంచుకున్న ట్రంప్.. అమెరికాలో భారత దిగుమతులపై 25 శాతం వాణిజ్య సుంకాలు విధించాడు. అమెరికా 25 శాతం ట్రేడ్ టారిఫ్స్ విధించడంతో తలొగ్గిన భారత్.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేసిందని ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. దేశ ప్రయోజనాల దృష్ట్యా రష్యా నుంచి యధావిధిగా చమురు దిగుమతి చేసుకుంటామని స్పష్టం చేసింది. దీంతో మరింత ఆగ్రహానికి గురైన ట్రంప్.. ఇప్పటికే విధించిన 25 శాతం కాకుండా భారత్?పై మరిన్ని సుంకాలు విధిస్తామని హెచ్చరించాడు.

# అసలైన భారతీయుడెవరో న్యాయమూర్తులు నిర్ణయించరు

- మొదటి పేజీ తరువాయి

దేశభక్తిని నిర్ధారించడం వారి పని కాదని ఆమె అన్నారు.

భారత సాయుధ బలగాల గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చిన కొద్దిసేపటికే ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, "ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి ప్రాథమిక బాధ్యత. మా సోదరుడు రాహుల్ గాంధీ సైన్యానికి వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడరు. ఆయనకు మన సైన్యం పట్ల అపారమైన గౌరవం, అభిమానం ఉన్నాయి" అని వివరించారు.

ప్రతిపక్ష నాయకుల దేశభక్తిని, పౌరసత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను ప్రియాంక గాంధీ తీవ్రంగా ఖండించారు. గతంలో 2019లో రాహుల్ గాంధీ పౌరసత్వంపై ప్రశ్నలు తలెత్తినప్పుడు కూడా ఆమె ఇదే విధంగా గట్టిగా బదులిచ్చారు. "రాహుల్ గాంధీ భారతీయుడని దేశం మొత్తానికీ తెలుసు. ఆయన ఇక్కడే పుట్టారు, అందరి కళ్ల ముందే పెరిగారు. ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు, ఇటువంటి అర్థం లేని ఆరోపణలు ఎందుకు?" అని ఆమె గతంలో వ్యాఖ్యానించారు.

# ఏపీ బలంగా పుంజుకుంటోంది... ఈ వసూళ్లే నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు 250 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# కె.జి.హెచ్.లో గుండె శస్త్ర చికిత్సలకు వైద్య పరికరాలు కొరత

**సాధారణంగా నెలకు 30-40 గుండె శస్త్ర చికిత్సలు ఆసుపత్రి లో జరిగేవి**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లేఖ**

**శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ**





BOTCHA SATYANARAYANA
Former Minister
Government of Andhra Pradesh

Flat No.302
Vinayagar South Gardens,
Harbour Park Road,
Pandurangapuram,
Visakhapatnam- 530 003
Ph: 7997511999

Leader of the Opposition
Andhra Pradesh Legislative Council

Respected Shri Chandrababu Naidu Garu.,

Dt:29.07.2025

Greetings. I am writing to bring to your attention the highly deplorable situation prevailing in KGH Hospital, Visakhapatnam. As everyone is aware, this is the most popular and premium hospital for the general public who cannot afford to receive treatment in private hospitals. Apart from people of North Coastal Andhra, People from neighbouring Orissa and Chattisgarh States also visit KGH.

You might have already come to know of the adverse reports in various media regarding the standstill position in the hospital for the nearly last five (5) months. According to senior doctors of the cardiology department, as per reports, the main reason is the non-availability or non-functioning of medical equipment essential for heart surgeries. Generally, 30-40 heart surgeries per month are performed in the Hospital Adverse impact of non-function of the department can be easily imagined to have caused serious problems for patients who can't afford treatment in private hospitals. Ironically, though expert doctors are available, surgeries are not being performed due to the non-availability of equipment. The situation is grave and needs immediate attention and correction in public interest.

I would therefore like to request you to kindly extend your personal attention to this urgent issue and give necessary instructions to all those concerned to take up necessary measures immediately to put the situation back to normally at the earliest.

With kind regards,

29 JUL 2025

(B. SATYANARAYANA)

To
Shri. Nara Chandra Babu Naidu Garu.,
Hon'ble Chief Minister,
Govt. of Andhra Pradesh
Amaravati.

Copy to:
The Chief Secretary, Govt. of A.P.,
The Principal Secretary (Health & FW).
The District Collector, Visakhapatnam.

Office Address: Room No: 157, Andhra Pradesh Legislative Council, Valagapudi, Amaravati
email:botchaaplc@gmail.com

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 5 :** ఆ లేఖలో విశాఖపట్నంలోని కెజిహెచ్ ఆసుపత్రి లో నెలకొన్న అత్యంత దయనీయమైన పరిస్థితి ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడాని, ప్రైవే ట్ ఆసుపత్రులలో చికిత్స పొందలేని సాధారణ ప్రజలకు ఇది అత్యంత ప్రజాదరణ పొందిన మరియు ప్రీమియం ఆసుపత్రి అని ,ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రజలతో పాటు, పొరుగున ఉన్న ఒరిస్సా మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలు కూడా కెజిహెచ్‌ను సందర్శిస్తున్నారు అని , గత ఐదు (5) నెలలుగా ఆసుపత్రిలో ఉన్న పరిస్థితికి సంబంధించి వివిధ మీడియాలో ప్రతికూల నివేదికలు ఇప్పటికే తెలిసి ఉండవచ్చు. కార్డి యాలజీ విభాగానికి చెందిన సీనియర్ వైద్యుల ప్రకారం, నివేదికల ప్రకారం,గుండె శస్త్ర చికిత్సలకు అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం లేదా పనిచేయక పోవడం ప్రధాన కారణం అని , సాధారణంగా నెలకు 30-40 గుండె శస్త్రచికిత్సలు ఆసుపత్రి లో జరుగుతాయి. కాని విభాగం పనిచేయకపో వడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావం ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందలేని రోగులకు తీవ్రమైన సమస్యలను కలిగిస్తుందని , నిపుణు లైన వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ, పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల శస్త్రచికిత్సలు జరగడం లేదు. పరిస్థితి తీవ్రంగా ఉంది మరియు ప్రజా ప్రయోజనం దృష్ట్యా తక్షణ శ్రద్ధ మరియు దిద్దుబాటు అవసరం ఉంది అని, అందువల్ల ఈ అత్యవసర సమస్యపై ముఖ్య మంత్రి వ్యక్తిగత శ్రద్ధను అందించాలని మరియు పరిస్థితిని వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవడానికి సంబంధిత వారందరికీ అవసరమైన సూచనలు ఇవ్వాలని లేఖలో కోరడం జరిగింది .

# దీపం-2 పథకం అమలు, బియ్యం పంపిణీ,





- **రేషన్ బియ్యం అక్రమరవాణా,తూనికలు కొలతలు,**
- **ఆహార నాణ్యత తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష**
- **ప్రజా సంతృప్తే కొలమానంగా అధికారులు పని చేయాలి**
- **రైతుల ప్రయోజనార్థం గత సీజన్లలో ధాన్యం కొనుగోలు చేశామని**
- **రూ.12 వేల కోట్ల చెల్లించామని వెల్లడి మంత్రి నాదెండ్ల మనోహర్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 05 :** ప్రజల మన్ననలు పొందే రీతిలో పౌర సరఫరాల శాఖ ద్వారా మెరుగైన సేవలందించాలని, వారి సంతృప్తే కొలమానంగా ప్రతి ఒక్కరూ పని చే యాలని చేయాలని ఉత్తరాంధ్ర జిల్లాల అధికా రులను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అవగతం చేసుకొని నడుచుకో వాలని, సమన్వయం వహించాలని సూచించా రు. మంగళవారం విశాఖపట్టణం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో ఆయన వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీపం-2 పథకం అమలు, బియ్యం పంపిణీ, రేషన్ బియ్యం అక్రమ రవాణా, తూనికలు కొలతలు, ఆహార నాణ్యత తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా భారం అయినప్పటికీ ఎండీయూలను తొలగించి, రేషన్ దుకణాలను అందుబాటులోకి తీసుకొచ్చామని వాటి ద్వారా ప్రజలకు నాణ్య మైన సరకులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ దుకాణాల ద్వారా సరుకులు అందజేయాలని, 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందించాలని ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందు కే ఎం.డి.యు. వాహనాల విషయంలో సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లామ ని, దీని ఉద్దేశాన్ని అధికారులు అర్థం చేసుకొని పని చేయాలని హితవు పలికారు. దీపం పథకం ద్వారా ఫేజ్ -1లో కోటి మందికి లబ్ధి చేకూర్చా మని, ఫేజ్ -2లో ఆ సంఖ్య 95 లక్షలుగా ఉంద ని, ఫేజ్ -3లో అన్ని రకాల సాంకేతిక సమస్య లను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా సమష్టి కృషి చేద్దామని ఈ సందర్భం గా మంత్రి పిలుపునిచ్చారు. గ్యాస్ సిలిండర్ సరఫరా చేసిన సమయంలో డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఈ పరిస్థితి మారాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. తప్పు చేసిన డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. అలాగే లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ నగదు జమకాని పక్షంలో అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆగస్టు 25వ తేదీన పండగ వాతావరణంలో స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తామని, దీనికి అందరూ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. రైతుల ప్రయోజనార్థం గత సీజన్లలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగులు చేశామని, రూ.12వేల కోట్లు చెల్లించామని మంత్రి గుర్తు చేశారు. స్థానికంగా పండే ధాన్యాన్ని మధ్యాహ్న భోజన పథకంలో వినియోగించేందుకు వీలుగా కార్యాచరణ రూపొందించి ప్రపోజల్స్ పంపిం చాలని శ్రీకాకుళం, విజయనగరం జేసీలను ఆదేశించారు.రేషన్ దుకాణాల వద్ద ఫ్లెక్సీలు, క్యూఆర్ కోడ్ లు పెట్టాలి రేషన్ దుకాణాల వద్ద పూర్తి వివరాలతో కూడిన ఫ్లెక్సీలు పెట్టాలని, క్యూఆర్ కోడ్ సాయంతో వారి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. సరకు ల వివరాలను పక్కాగా పొందుపరచాలని, నిర్ణీత తేదీలలో, సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏజెన్సీల ద్వారా అందే కమిషన్ తప్ప ప్రజల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు. డిజిటల్ పేమెంట్ విధానాలను ప్రోత్సహించాలని సూచించారు. వలసదారుల వివరాలను సేకరించాలని, దానికి అనుగుణంగా రేషన్ సరకుల పంపిణీలో చర్యలు తీసుకోవాలన్నారు. దీపం పథకం లబ్ధిదారుల సంఖ్య పెరిగేలా, రేషన్ దుకాణ నిర్వాహకుల ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సమస్యలను అవగతం చేసుకొని చర్యలు తీసుకోవాలని చెప్పారు. సన్న బియ్యం రాకముందు ఆయా పాఠశాలలు, ఎండీయూల వద్ద ఉన్న పాత బియ్యాన్ని వినియోగించరాదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నిఘా పెంచాలని ఆదేశించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ వివిధ అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విశాఖపట్నం జేసీ కె. మయూర్ అశోక్, జీసీసీ ఎండీ కల్పనా కుమారి, అనకాపల్లి జేసీ ఎం. జాహ్నవి, విజయనగరం జేసీ సేతుమాధవన్, శ్రీకాకుళం జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, విశాఖ జిల్లా డీఎస్వో భాస్కరరావు, ఇతర జిల్లాల డీఎస్వోలు, డి.ఎం.లు, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు, బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్పీసీఎల్ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి మార్గాలపై ప్రత్యేక నిఘా



- **చింతపల్లి టీ జంక్షన్ లో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు.**
- **చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు**

**చింతపల్లిపెన్ పవర్ ఆగస్టు 05:-** గంజాయి అక్రమ రవాణా అడ్డుకునే క్రమంలో చింతపల్లి పోలీసు శాఖ ముమ్మర తనిఖీలు చేపట్టింది. మంగళవారం చింతపల్లి టీ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించినట్టు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు మన్య ప్రాంతాల్లో బస చేస్తున్న మైదాన ప్రాంతాలకు చెందిన గంజాయి ముష్కరులు, అల్లూరి జిల్లా ఏజెన్సీ మార్గంగా గంజాయిని తరలిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. దీనిపై స్పందించిన పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అన్ని మార్గాల్లో తనిఖీలను ముమ్మరం చేశారని తెలిపారు. గంజాయి అక్రమ రవాణీపై పోలీసుల చర్యలతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ తనిఖీలలో హోంగార్డు జర్సింగి విశ్వనాథం, ఏపీఎస్పీ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మన్యంలో డయాలసిస్ కేంద్రాలపై మంత్రికి వినతి

**దయాలసిస్ కేంద్రాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు చొరవ చూపండి**

**పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ ను కోరిన జనసేన నాయకుడు వినయ్**



**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు5:-** అల్లూరి జిల్లాలో పాడేరు, రంపచోడవరం ప్రాంతాల్లో ఉన్న డయాలసిస్ కేంద్రాలలో సౌకర్యాలను మెరుగుపరచాలని, మూతబడిన అరకు డయాలసిస్ కేంద్రాన్ని పునరుద్ధరించాలని చింతపల్లి మండల జనసేన సీనియర్ నాయకుడు వాడకాని వినయ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కోరారు. మంగళవారం మన్యం పర్యటనలో భాగంగా పాడేరు లోని మినుములూరులో పర్యటిస్తున్న మంత్రి మనోహర్ ను పార్టీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సన్మానించారు. అనంతరం మన్యంలో నెలకొన్న సమస్యలపై ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. అందులో భాగంగా డయాలసిస్ కేంద్రాలలో రోగులకు కలుగుతున్న అసౌకర్యాలు, సౌకర్యాల లేమి వంటి వాటిపై ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో ఉన్న డయాలసిస్ కేంద్రాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆయా డయాలసిస్ కేంద్రాలలో అర్హత లేని సిబ్బంది పనిచేస్తుండడంతో రోగులకు ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని కేంద్రాలలో పరికరాలు పూర్తిగా పనిచేయక డయాలసిస్ చేయించుకోవడానికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే అరకు డయాలసిస్ కేంద్రం పూర్తిగా మూతపడడంతో పాడేరు డయాలసిస్ కేంద్రానికి రోగుల తాకిడి పెరిగి రోగులకు సరైన సమయంలో చికిత్స అందడం లేదన్నారు. దానికి తోడు డయాలసిస్ కేంద్రాలకు పర్యవేక్షణ లోపం, మందుల కొరతతో తీవ్రమైన పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. మన్యంలో డయాలసిస్ కేంద్రాల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని మంత్రి మనోహర్ ను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిగా ఉన్నా పాడేరు ఆసుపత్రి జిల్లా ఆసుపత్రిగా అభివృద్ధి చెందినప్పటికి సేవలు అంతంత మాత్రమే ఉన్నాయని, రోగులకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన చేయాలనీ కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ అంశాలన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు లంకెల విశ్వేశ్వర రావు, శెట్టి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పీతల మూర్తి యాదవ్ చేసిన కామెంట్స్కు ఘాటుగా సమాధానం

**మాజీ వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ సనపల చంద్రమౌళి**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 5 :** సర్వే నెంబర్ 14/1 లో ఐదు ఎకరాలు పది సెంట్లు భూమిని కొట్టేసారంటూ ఆయనపై వచ్చిన వార్తలు అవాస్తమని తన ప్రమేయం కానీ తనకు సంబంధం లేకపోయినా కార్పొరేటర్ మూర్తి యాదవ్ తన పేరు ప్రస్తావించడం ఎటు వంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణ చేయడం సరికాదని దీనిని త్రివంగా ఖండిస్తు న్నానని, ఆ భూమిని ఆయన కొట్టేసినట్టు ఆధారాలు చూపించాలని లేనిపక్షంలో మీడి యా పరంగా ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు అది లేనియడల న్యాయ పరంగా పరువు నష్టం దావా వేస్తానని తెలియ జేశారు.తనకు ఎటువంటి సంబంధం లేకపో యినా వచ్చిన ఆరోపణపై వివరిస్తూ జీవో నెంబ ర్ 743/1963 ప్రకారం మాజీ సైనిక ఉద్యోగికి ప్రభుత్వం ల్యాండ్ అలాట్మెంట్ పథకం ద్వారా 1971 సంవత్సరం డి.ఆర్. నెంబర్ 5/1381 తేది 18.08.71 ద్వారా అసైన్డ్ డీ పట్టా మాజీ సైనిక ఉద్యోగం కోట లో ఇవ్వడం జరిగి, తదుపరి ప్రభుత్వం జీవో నెంబర్ 1117/1993 ద్వారా అసైన్డ్ మెంట్ చేసిన 10 సంవత్సరాల తర్వాత ఎటువంటి ఎన్ఓసి లేకుండా సేల్ చేయవచ్చని జిఓ ఇవ్వడం జరిగింది తదుపరి సి సి ఎల్ ఎ 350/ 2022 తేది 4-5-2022 లో ఎక్స్ సర్వీస్ మాన్ సేల్స్ పర్మిషన్లో కొన్ని గైడ్లైన్స్ కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగిందని. దానిలో భాగంగా ఎక్స్ సర్వీస్ మ్యాన్ అయినటువంటి వై బాల్రెడ్డి గారి భార్య ఆనందమ్మ మరియు వారి కుమారుడు విలునామ ద్వారా సక్రమిం చిన ఆస్తిని కలెక్టర్ కి ఎన్ఓసి ఇప్పించవలసిం దిగా కోరడం జరిగింది తదుపరి కలెక్టర్ సంబం ధించించిన రెవెన్యూ అధికారులుకు ఈ భూమికి సంబంధించి రేవన్యు రికార్డులు చూసి విచారణ చేపట్టి విచారణలో భాగంగా ఎక్స్ సర్వీస్ మెన్ పర్టిక్యులర్ కోసం సైనిక బోర్డు ద్వారా సర్వీస్ రికార్డ్స్ లు మరియు ఎక్స్ సర్వీస్ మాన్ భార్య అయిన ఆనందమ్మ బ్యాంకు బుక్కు ( పెన్షన్ ) పరిశీలించి తదుపరి ఆఫీసర్ ర్యాంకు వారికి డి పట్టా అలాట్మెంట్ చెయవచ్చా, లేదా అని ప్రభుత్వానికి లేఖ పంపించి తదుపరి క్లారిపికేషన్ వచ్చిన తదుపరి ఒపినియన్ కోసం గవర్నమెంట్ ప్లేడర్ కి పంపించడం జరిగింది. తదుపరి ఈ సర్వే నంబర్ లో రెండు పసలీలు తో చేట్టిపల్లి బుల్లెమ్మ వైఫ్ ఆఫ్ సీతారామయ్య పేర్లు ఉండటంతో వాళ్లుకి ఎటువంటి డి పట్టాలు ఇవ్వలేదని అధికారులు నిర్ధారణ చేసిన పిదప చెట్టిపల్లి బుల్లెమ్మ కుటుంబీకులు హైకోర్టు వేసిన కేసులో నాకు ఈ భూమిపై ఎటువంటి సంబంధం లేదని కోర్టుకితెలపడంతో కలెక్టరు గారు ఎన్ఓసి ఇవ్వబడడం జరిగింది ఎన్ఓసి వచ్చిన తర్వాత వీలునామా ప్రకారం 376 సెంట్లు జోజీరెడ్డి డెవలప్మెంట్ మరియు సేల్ డిడిలను చేయడం జరిగింది మిగిలిన స్థలము ఎక్స్ సర్వీస్ మాన్ భార్య ఆనందమ్మ పేరు మీద ఇప్పటికీ ఉన్నది. కావున ఈ ఆధా రాల ప్రకారం నాకు ఈ భూమిపై ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తున్నాను అని చెప్పారు. నాకు సంబంధం ఉందని మీరు ఆధారాలు చూపిస్తే నేను రాజకీయ జీవితం నుండి విరమించుకొంటాను లేదా మూర్తి యాదవ్ విరమించుకొంటాడా అని సవాలు విసిరారు.

# దామనాపల్లిలో పొలం పిలుస్తుంది రైతు సదస్సు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి పొలం పిలుస్తుంది రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జ్ ఏవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త బయ్యపురెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు వ్యవసాయ మెలకువలను సూచించారు. అలాగే రైతులు పంట బీమా నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని బీమా చేయించుకుంటేనే పంట నష్టపోయినప్పుడు రైతులకు నష్టపరిహారం అందే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసూరు ఉషారాణి,పేసా మండల ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, డిజిటల్ అసిస్టెంట్ బేరా సింహాచలం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పి. విమల, వెల్ఫర్ అసిస్టెంట్ కళ్యాణి, వెటర్నరీ అసిస్టెంట్ సత్యనారాయణ, మహిళా పోలీసు రమణమ్మ,క్రాప్ ఇన్సూరెన్స్ సిబ్బంది సాగిన వినోద్ కుమార్, గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది సోమల మహేష్ ఆర్.వై.ఎస్. ఎస్ సిబ్బంది ఉల్లి సతీష్ కుమార్, సాగిన రాజేష్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో భయాందోళనకు గురి చేస్తున్న గజరాజులు.





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 05. పెన్ పవర్.** ఏజెన్సీ ప్రాంతం లో గజరాజుల బీభత్సం సృష్టిస్తున్నాయి పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనతో కొండపోడు వ్యవసాయం చేసుకోనేందుకు ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారు.గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుకల్ పంచాయితీ,బుడ్డమ్మకర్ల గ్రామ సమీపంలో దాదుపురం గ్రామ వాసి పాలక,చైతన్య.గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ భూమిని సాగు చేసుకుంటూ అక్కడే రేకుఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్నారు.ఈ సందర్భంగా చైతన్య మీడియాతో మాట్లాడుతూ, సోమవారం నాడు సుమారుగా రాత్రి 10:30 గంటల సమయంలో గజరాజులు గుంపు మేము నిద్రిస్తున్న సమయంలో మాపై దాడి చేసేందుకు ప్రయత్నించాయని ఆ విషయం తెలుసుకున్న వెంటనే భయాందోళనతో పారిపోయామని మా ఇంటిని బోరును అక్కడ ఉన్న సామాగ్రి బియ్యం బస్తాలు,దుస్తులు అన్ని ధ్వంసం చేశాయని ప్రమాదవశాత్తు మాకు ఎవరికి ఏమి కాలేదని,ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మొక్కజొన్న పంటలను ధ్వంసం చేసుకొంటు బుడ్డెమ్మ ఖర్జ గ్రామానికి వెళ్లి పెరటి లో ఉన్న అరటి,కొబ్బరి,బొప్పాయి,పైనాపిల్,మొక్కలను ధ్వంసం చేశాయని గ్రామస్తులు తెలిపారు.గిరిజనులు మాట్లాడుతూ.ఏ క్షణం తమపై ఏనుగులు దాడి చేస్తాయో అని భయాందోళన చెందుతున్నమని.కొండపోడు,పొలం పనులకి వెళ్ళాలి అంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్ళవలసి వస్తుందని,ఈ ప్రాంతమంతా వర్ష ఆధారిత పై ఆధారపడి పండే పంటలు కావడంతతో ఈ నాలుగు నెలల్లో పండిన పంటల్ని సంవత్సరం పొడుగునా నిల్వ ఉంచుకొని జీవనం సాగిస్తున్నామని చేతికి అందిన పంటను నాశనం చేస్తూ మేము ఉంటున్న ఇళ్లను ధ్వంసం చేస్తున్నాయని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వీటిపై తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి గిరిజనుల ప్రాణాలు కాపాడాలని గిరిజన ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## మా స్థలాలకు రాజకీయ రంగు పులమొద్దు

- స్థలాలను కాపాడుకోవడమే ధ్యేయం:-బాధితులు





**గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 05:**జీవీఎంసీ 86 వ వార్డు కూర్మన్నపాలెం శివారు మాతృశ్రీ నగర్ లే అవుట్ లో కొద్ది రోజులుగా స్థలాలు ఆక్రమణ అంటూ వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మాతృశ్రీ నగర్ సర్వే న%శీ%బర్ 27 లోని పలువురు బాధితులు మీడియా సమావేశం నిర్వహించారు.1984 లో సొసైటీ ద్వారా తాము ఇక్కడ స్థలాలు కొనుగోలు చేశామని అప్పటి నుంచి అనేక అవరోధాలు ఎదురవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.తమ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండడం కోసం షెడ్డుల నిర్మాణం చేపట్టామని అయితే ఈ విషయంలో కూటమి నేతల ప్రమేయం ఉందంటూ వస్తున్న వార్తలను ఖండించారు.ప్రభుత్వ స్థలాలను ఆక్రమించామంటూ చేస్తున్న దుష్ప్రచార%శీ% తమను బాధించింది అన్నారు.ఇక్కడి సమస్యను ప్రజా ప్రతినిధులతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళామని తెలిపారు.దీని కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో బాధితులు టి.వెంకటరావు,ఎస్.వర ప్రసాద్,పి.అప్పారావు,కెఎస్ఎన్ గుప్త,కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మౌలిక సదుపాయాల కనపడే పెద్దపేట టిడిపి ప్రభుత్వం లక్ష్యం





**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 05:** కోటి 86 లక్షల రూపాయలతో శరవేగంతో జరుగుతున్న సెంటర్

ఐలాండ్ నిర్మాణ పనులను వేంపల్లి నగర్ మరియు సమతా నగర్ వద్ద గాజువాక నియోజకవర్గ శాసనసభ్యుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

వి.ఎం.ఆర్.డి.ఏ ప్రత్యేక నిధులతో గాజువాక నియోజకవర్గం ఉడా 130 ఫీట్ సెంటర్ ఐలాండ్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది . మొదటి దశలో జరుగుతున్న 9 హైలాండ్లో క్రీడలకు సంబంధించిన వివిధ గేమ్స్ కు మరియు వాకింగ్ ట్రాకు మరియు కార్ పార్కింగ్ చిల్డ్రన్స్ పార్కు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వీఎమ్ఆర్డి అధికారులు కోరడం జరిగింది రెండో దశలో వివిధ ప్రతిపాదన పరిశీలించారు .ఈ కార్యక్రమాలు నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ 74 వ వార్డు మాజీ అధ్యక్షుడు జాజులు గంగరాజు , గ్రామ పెద్దలు శంకర్ సాయిరాం కూడా అధికారులు డి ఎం ఆర్ డి ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ వి ఎస్ ఎన్ రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాసా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.ు

## జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మార్వోకు వినతిపత్రం.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 05.పెన్ పవర్.**గుమ్మలక్ష్మీపురం ఎమ్మార్వో నిమ్మక.శేఖర్ కు మండలంలో ఉన్న ప్రింట్%ఴ% ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు,కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని,పాత అక్రిడేషన్లు పొడిగించకుండా కొత్త అక్రిడేషన్ కార్డులుజారీ చెయ్యాలని,అలాగే మిగతా రాష్ట్రాల మాదిరిగా విశ్రాంత జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు తదితర సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించామన్నారు.ఈ కార్యక్రమానికి మీడియా సభ్యులు శ్రీను,ప్రేమానంద్,నాని, రాజు,పెంటయ్య,కిషోర్,రాజా,రవి,వెంకటరావు,కిరణ్,శంకర్రావు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులు పారా అథ్లెటిక్స్ పోటీలలో తమ సత్తా చాటాలి



- రాష్ట్రస్థాయి 6 వ జూనియర్ %ఴ% సబ్ - జూని యర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రిక ఆవిష్కరణ
- విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరీంద్రప్రసాద్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 5. :**విశాఖపట్నం వేదికగా పోలీస్ బ్యారక్స్ గ్రౌండ్ నందు 09-08-2025 వ తేదీన ప్రారంభం కాను న్న రాష్ట్ర స్థాయి 6వ జూనియర్ %ఴ% సబ్ - జూని యర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రికను విశాఖపట్నం జిల్లా ఎం. ఎన్. హరీంద్ర ప్రసాద్ మంగళవారం నాడు ఆవిష్కరించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా జరిగే ఈ పోటీలకు అన్ని జిల్లాల నుండి పారా క్రీడాకారులు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి జూనియర్ %ఴ% సబ్ - జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్. వెంకటేశ్వరరావు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి వి.రామస్వామి, విశాఖపట్నం జిల్లా గౌరవ అధ్యక్షురాలు శీతల్ మదన్, గుంటూరు జిల్లా సెక్రటరీ వై. శ్రీనివాస్ గౌడ్ మరియు పారా స్పోర్ట్స్ సభ్యులు టి రాము, జె.సత్యనారాయ ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనంలోకి ముంచంగిపుట్టు ఏకలవ్యను తరలించాలి





- జాయింట్ కలెక్టర్ ఇచ్చిన మాట చొప్పున ఆగస్టు నెలలోనే తరలించాలని విజ్ఞప్తి.
- పెదబయలు వైటీసీలో నడుపుతున్న ముంచంగిపుట్టు ఏకలవ్యలో అరకొర వసతులతో విద్యార్థిని విద్యార్థుల అవస్థలు.
- లబ్బూరులో నిర్మాణంలో ఉన్న ఏకలవ్య పాఠశాల భవన సముదాయాలను పరిశీలించిన పాఠశాల తల్లిదండ్రుల కమిటీ.
- ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాల నడుపుతున్న వైటీసీలో ఎస్ఎంసి కమిటీ సమావేశం.
- ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాల తరలింపునకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ తీర్మానం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 05.**ముంచంగిపుట్టు ఏకలవ్యను లబ్బూరు సమీపంలో గల ఏకలవ్య నూతన భవనంలోనికి విద్యార్థిని విద్యార్థులకు తరలించాలని ఏకలవ్య పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్ఎంసి కమిటీ సభ్యులు సోమవారం వైటిసిలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాఠశాల తరలింపుపై ఇచ్చిన హామీలపై, ప్రస్తుతం నడుపుతున్న ఏకలవ్య పాఠశాల పరిస్థితులపై, ఏకలవ్య నూతన భవనంలో తరలిస్తే విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మండలంలో గల లబ్బూరు సమీపంలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య పాఠశాల భవనములోనికి తరలిస్తే విద్యార్థిని విద్యార్థులకు వసతి సదుపాయాలతో పాటు అన్ని విధాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులకు కొన్ని సమస్యలు తీరుతుంది అన్నారు. ఎస్ఎంసి కమిటీ బృందం శనివారం నిర్మాణంలో ఉన్న ఏకలవ్య నూతన భవనమును పరిశీలించమని, ప్రస్తుతం నడుపుతున్న వైటిసి లో కంటే నూతనంగా నిర్మితమైన భవనములోనే అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఇచ్చిన హామీ చొప్పున ఆగస్టు నెలలోనే పాఠశాల విద్యార్థులను తరలించాలని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ను పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రహరి గోడ నిర్మాణంలో ఉందని, అవి త్వరతిగతిన పూర్తి చేయాలని, తరగతి గదులు కూడ పూర్తీ స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని త్వరలోనే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు ఎస్ఎంసి కమిటీ తెలిపారు. సమావేశం అనంతరం ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్ మాట్లాడుతూ.. ఎస్ఎంసి కమిటీ తీర్మానమును జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, పాఠశాల తరలింపుకు కృషి చేస్తామని అన్నారు. వైటీసీలో అరకొర వసతులతో విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణమే పాఠశాల తరలింపునకు జాయింట్ కలెక్టర్ హామీ చోపున చొరవ తీసుకోవాలని ఎస్ఎంసి కమిటీ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఏకలవ్య ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## క్వీన్ మేరీ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో ఎస్. ఎస్.సి.ఫలితాల్లో

- అత్యధిక మార్కులు సాధించిన అక్షయను అభినందిస్తూ,
- 10000/-రూపాయలను అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 5 :**దక్షిణ నియోజ కవర్గంలో క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్లో ఎస్. ఎస్.సి.ఫలితాల్లో అత్యధిక మార్కులు (577/600) సాధిం చడంతోపాటు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన వి .అక్షయ కు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందిస్తూ పదివేల రూపాయలను స్థానిక హెడ్మాస్టర్ వర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి అక్షయ తల్లిదం డ్రులు మరియు ఉపాధ్యాయు లు ధన్యవాదాలు తెలిపారు విద్యకు అత్యున్న తమైన స్థానాన్ని ఇవ్వడంలో ఎమ్మెల్యే వంశీకృ ష్ణ శ్రీనివాస్ ముందుంటారని తన ఎస్ .వి .కే కళాశాల ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాభ్యాసాన్ని అందిస్తున్న ఎమ్మె ల్యే వంశీకృష్ణకి ధన్యవాదములు తెలియజేశారు.

## దామనపల్లిలో మనమిత్ర వాట్సప్ గవర్నర్స్ పై అవగాహన ర్యాలీ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో సచివాలయం వద్ద పంచాయతీ సెక్రెటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి ఆధ్వర్యంలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వాట్సాప్ నంబర్ 9552300009 ను మనమిత్ర పేరుతో మొబైల్ లో సేవ్ చేసుకోవాలని, ఆ నంబర్కు హాయ్ అని సందేశం పంపడం ద్వారా చాట్ చేయటం ప్రారంభించి, మీకు కావలసిన సేవలను ఎంపిక చేసుకొని, మీకు వాట్సాప్ లో ఏఐ ఆధారిత చాట్ బాట్ తో లభ్యమయ్యే అన్ని ప్రభుత్వ సేవల జాబితా మీకు కనిపిస్తుందని, దీని ద్వారా ప్రభుత్వ సేవలను పొందవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ మనమిత్ర వాట్సాప్ నెంబర్ను తప్పనిసరిగా సేవ్ చేసుకోవాలని సూచించారు. అలాగే మహిళలు చిన్నారుల భద్రతకు శక్తి యాప్ ఉపయోగించాలని తీపించారు.ఈ కార్యక్రమంలో పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి.విమల, డిజిటల్ అసిస్టెంట్ బేరా సింహాచలం, మహిళా పోలీస్ రమణమ్మ, అగ్రికల్చర్ అసిస్టెంట్ కె. ఉషారాణి,వెల్ఫర్ అసిస్టెంట్ కళ్యాణి, వెటర్నరీ అసిస్టెంట్ సత్యనారాయణ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల కోసం సర్పంచుల ధర్నా

- పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ధర్నా
- కమిషనర్ హామీతో ధర్నా విరమణ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 5:**గ్రామపంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల కోసం రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల సర్పంచులు పాల్గొన్న భారీ ధర్నా మంగళవారం పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి 40 మంది సర్పంచులు పాల్గొన్నారు. సర్పంచుల ప్రాతినిధ్యంతో ప్రభుత్వాన్ని వినతిపెట్టిన అనంతరం, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ స్పందించారు. గ్రామపంచాయతీలకు రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చే నెల (సెప్టెంబర్) చివర్లోగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీతో సర్పంచులు ధర్నాను విరమించారు.ఈ సందర్భంగా జి.కె. వీధి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కే. రామకృష్ణ మాట్లాడుతూ, "2024 నవంబర్ 13న విడుదల చేసిన నిధులు జి.కె. మండలంలోని 6, అలాగే పాడేరు డివిజన్ పరిధిలోని మరో 6 పంచాయతీలకు అందలేదని, ఈసారి విడుదలయ్యే నిధులతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న నిధులు కూడా విడుదల చేయాలని కోరారు."అలాగే, క్లాప్ మిత్రల జీతాలు ఆలస్యం కావడం వల్ల గ్రామాల్లో పనిచేసే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గిరిజన ప్రాంతాలలో 15వ ఆర్థిక సంఘం నిధుల లేమి కారణంగా పారిశుద్ధ్య, వీధి బల్బుల నిర్వహణ, డ్రైనేజీల శుభ్రత వంటి కార్యక్రమాలు సక్రమంగా నడవడంలేదు. దీంతో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ, హుకుంపేట, పెదబయలు, జి.మాడుగులు,చింతపల్లి, జి.కె. వీధి, కొయ్యూరు మండలాల నుండి పెద్ద సంఖ్యలో సర్పంచులు పాల్గొన్నారు. గ్రామీణాభివృద్ధి, స్థానిక పరిపాలనను బలోపేతం చేసే దిశగా నిధుల వేగవంతమైన విడుదల అవసరమని వారు అన్నారు.



# భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును





- సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని
- స్థాయి సంఘం ఎన్నికల ఓటింగ్ పై కార్పొరేట ర్లకు అవగాహన కార్యక్రమం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్,ఆగస్టు 5 :** జీవీఎంసీలో ఆగస్టు 6 వ తేదీన అనగా బుధవా రం జరుగబోవు 10 మంది స్థాయి సంఘం సభ్యుల ఎన్నికల విధానంపై కార్పొరేటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్. ఎస్. వర్మ పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పై కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు. అదనపు కమిషనర్లు సంయుక్తంగా స్థాయి సంఘం సభ్యులు ఎన్నికల పై ఓటింగ్ వేసే విధానాన్ని కార్పొరేటర్లకు వివరించారు. ఆగస్టు 6 వ తేదీ బుధవారం నిర్వహించే స్థాయి సంఘం ఎన్నికల నియమావళి విధానం ప్రకారం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలు జరుగుతాయని, ఓటు హక్కుని వినియోగించుకునే కార్పొరేటర్లు తప్పనిసరిగా తమ వెంట ఫోటో ఐడెంటి కార్డు ను తీసుకురావాలని, దానిని పోలింగ్ కేంద్రంలో కి వెళ్లే ముందు పోలింగ్ స్టేషన్ బయట ఉన్న ఓటర్ ఐడెంటిఫికేషన్ అధికారి వద్ద ఐడి కార్డు ను చూపించిన పిదప ఓటర్ స్లిప్పు తీసుకొని పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎటువంటి పెన్నులు, పెన్సిల్లు, మార్కర్, పిన్నులు, డిజిటల్ వాచీలు, సెల్ ఫోన్లు తో పాటు ఏ ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు అనుమతించబడవని, వాటిని ప్రత్యేక కౌంటర్ వద్ద జమ చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్లో అభ్యర్థికి ఎదురుగా ఉన్న గడిలో ఓటర్ మార్కును వేయాలని, స్థాయి సంఘం సంఘం 10 మంది సభ్యుల్ని ఎన్నుకోవాల్సి ఉన్నందున ఒక ఓటరు 10 ఓట్లు మాత్రమే వేయాలని , అంతకన్నా ఎక్కువ ఓట్లు వేసిన ఎడల ఆ బ్యాలెట్ చెల్లదన్నారు. స్థాయి సంఘం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఉదయం 9: 45 నిమిషాలకు బ్యాలెట్ బాక్సులు సీల్ వేసే కార్యక్రమానికి హాజరు కావాలని అలాగే మధ్యాహ్నం 2:00 గంటలకు పోలింగ్ ముగిసిన వెంటనే అనగా 2:05 నిమిషాలకు బ్యాలెట్ బాక్సు సీలు వేసే సమయంలో కూడా అభ్యర్థులు హాజరు కావలసి ఉంటుందన్నారు. అనంతరం పోటీచేసిన అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని , అలాగే ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం ఎన్నికల ఫలితాలను వెల్లడించడం జరుగునని అదనపు కమిషనర్లు తెలిపారు .

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ తో పాటు పలువురు కార్పొరే టర్లు, కార్యదర్శి బి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ సర్పంచ్ చేతుల మీదుగా మొక్కల పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 5:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కొడిసింగి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ వనపల కాసులమ్మ చేతుల మీదుగా సిల్వర్ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిల్వర్ మొక్కలను సక్రమంగా పెంచుకోవడం వలన భవిష్యత్తులో కాఫీ తోటలు మిరియాలు వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కల రక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొత్తురు కొండలరావు,వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, వైసిపి నాయకులు వనపల రాజేష్, జోగిరాజు, లొంజా గణపతి,కంకిపాటి నడిపి పడాల్, త్రినాథ్ కూటమి నేతలు, వీఆర్పీలు వెంకటరావు, కాంతారావు, లైజాన్ వర్కర్ లోత గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐకానిక్ బిల్డింగ్ "ది డెక్" లో 3 వ అంతస్తులో

- కార్యాలయం ప్రారంభించే దిశగా అవగాహన



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం,ఆగస్టు 5. :** యూరోప్ లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయం జార్జియన్ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు వీలుగా విఎమ్ఆర్డిఏ కు చెందిన ఐకానిక్ బిల్డింగ్ "ది డెక్" లో 3 వ అంతస్తు నందు కార్యాలయం ప్రారంభించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు విఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ తో జార్జియా నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు మంగళవా రం సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారు. జార్జియాన్ నేషనల్ యూనివర్సిటీ కో- ఇన్వెస్టర్ చిరాగ్ వఘేలా, ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ వివేకానంద మూర్తి, సలహాదారుడు విన్నీ పాత్రో , విఎమ్ఆర్డిఏ జాయింట్ కమిషనర్ రమేశ్, కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గందవరం గ్రామంలో తల్లి పాలు వార్షికోత్సవం



**పద్మనాభం,పెన్ పవర్, ఆగస్టు 5 :**మండలంలోని గందవరం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ అవగాహన కార్యక్రమం న్ని ఏర్పాటు చేశారు.అంగన్వాడిలో తల్లి పాలు వార్షికోత్సవం. పురస్కరించుకొని ఈ కార్యక్ర మంలో ప్రకృతి వ్యవసాయ సిబంది, ఆరోగ్య శాఖకు చెందిన , ఏఎన్ఎం లు సచివాలయ కానిస్టేబుళ్లు, మధ్యస్థాయి ఆరోగ్య సేవాదా రులు (ఎం హ్ ఎల్ ఎం), అంగన్వాడి కార్య కర్తలు పాల్గొన్నారు.వార్షికోత్సవం సందర్భంగా తల్లి పాలు ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సమావేశం నిర్వహించా రు . పిల్లల పౌష్టికాహారం, తల్లి పాలు ప్రాధాన్య త, స్వచ్ఛత, వ్యాధినిరోధక శక్తి పెంపుకు అవస రమైన ప్రకృతి పద్ధతుల్లో పండించిన ఆహారం వంటి అంశాలపై మాట్లాడారు.ప్రకృతి వ్యవసా య బృందం ద్వారా రసాయన రహిత ఆహార ప్రాముఖ్యతను వివరించడంతోపాటు, కుటుం బం మొత్తానికి ఆరోగ్యకరమైన జీవనశైలి ఎలా అవసరమో స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లులకు తగిన ఆరోగ్య సలహాలు, పోషకాహార తీరుపై సూచనలు అందించారు.

ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పిల్లలతో క్రీడా కార్యక్రమాలు, పౌష్టికాహార ప్రదర్శనలు కూడా నిర్వహించబడ్డాయి. గ్రామస్థాయిలో వివిధ శాఖల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం, తల్లులు పిల్లల్లో ఆరోగ్యంపై చైతన్యం కలిగించడంలో విజయవంతమైంది.

# పిఎస్కేకే ఎన్జీవో సేవానిరతి



- 322కుటుంబాలకు నైపుణ్య సహకారం
- మరో మూడు నిరుపేద కుటుంబాలకు పూర్తి ఆర్థిక సహకారం

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 5 :** మండలంలోని మూడు నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసి వాటిని దత్తత తీసుకొని పూర్తి ఆర్థిక సహాయ సహకారాలు అందజేసేందుకు టీం పిఎస్కేకే టెక్ సొల్యూషన్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 మెగా క్యాంపెయిన్ లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని 322 కుటుంబాలకు నైపుణ్య సహకారం, మరో మూడు కుటుంబాలకు పూర్తి ఆర్థిక సహకారం అందించే విధంగా టీం పిఎస్కేకే టెక్ సొల్యూషన్స్ స్వచ్ఛంద సంస్థ తరపున చర్యలు చేపట్టినట్లు సంస్థ ప్రతినిధి కురుజు ప్రసాద్ ప్రకటించారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రసాద్ తో పాటు వారి తల్లిదండ్రులు సింహాచలం, నాయుడు, అన్నా వదినలు రమేష్ బేబీలు ఒక కుటుంబం గా భాగస్వాములు అయినట్లు తెలిపారు. తమ సమూహం ఎంచుకున్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ బృహత్తర కార్యంలో తొలి బంగారు తల్లి కుటుంబంగా అంతాడ పంచాయతీ పారికలకు చెందిన నిరుపేద ఆదివాసి కుటుంబం కొర్ర జోష్న కుటుంబాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆమె ఒక దీర్ఘకాలిక వికలాంగురాలు కావడంతో చికిత్స పొందే ప్రయత్నంలో ఆమెకు ఎదురవుతున్న అసౌకర్యాలను గుర్తించి స్థానిక సర్పంచ్ చంద్రరావు తో కలిసి చికిత్సకు సదరం సర్టిఫికెట్ పొందేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జ్యోత్స్నకు అంగవైకల్య పెన్షన్ మంజూరు చర్యలు చేపట్టడంతో పాటు నా కుటుంబానికి తగిన ఆర్థిక సహకారం కూడా అందించనున్నట్లు ప్రసాద్ పేర్కొన్నారు. మిగిలిన రెండు బంగారు తల్లి కుటుంబాలు వివరాలను సంస్థ మరో రెండు రోజుల్లో ప్రకటించడం జరుగుతుందని ఈ మూడు కుటుంబాలను దత్తత తీసుకొని వాటి పూర్తి బాధ్యతలను స్వీకరించనున్నట్లు ప్రసాద్ స్పష్టం చేశారు.

# తల్లిపాలు శిశువు జన్మహక్కు.



ఐసిడీఎస్ సూపర్వైజర్ విజయభారతి.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 05:-**పుట్టిన ప్రతి శిశువుకు తల్లిపాలు జన్మహక్కు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.విజయభారతి తెలిపారు. ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా మంగళవారం చింతపల్లి సెక్టార్ పరిధిలోని చింతపల్లి-2 అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఆధారస్తంభం అని పేర్కొన్నారు. ప్రతి తల్లి, పుట్టిన ఆరు నెలల పాటు శిశువుకు క్రమం తప్పకుండా తల్లిపాలను ఇవ్వడం వల్ల, శిశువులో వ్యాధినిరోధక శక్తి పెరిగి, ఎదుగుదల సమర్ధవంతంగా జరుగుతుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు తల్లి-శిశు ఆరోగ్యంపై ఉపయోగకరమైన సూచనలు అందించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామన్ క్యాన్సర్లు ఓరల్, సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్లు పై అవగాహన సదస్సు



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, ఆగస్టు 5 :** జిల్లాలో ఎన్.సి.డి 4.0 హౌస్‌హోల్డ్ సర్వేను విజయవంతంగా చేపట్టడానికి ముందస్తు ఏర్పాట్లలో భాగంగా, కామన్ క్యాన్సర్లు ఓరల్, సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్లు పై అవగాహన కల్పిం చేందుకు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లకు టి ఓ టి ప్రత్యేక రిఫ్రెష్టర్ శిక్షణా కార్యక్రమం ఆగస్టు 5, 2025న ఏఎంసీ కేజీహెచ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ సిహెచ్ సి స్థాయిలో ఎంపికైన వైద్యులు, గైనకాలజిస్టులు మరియు డెంటిస్టు పాల్గొ న్నారు. ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సంధ్య దేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ వాణి, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. యు. శ్రీహరి, ప్రివెంటివ్ ఆన్కాలజి యూనిట్ నోడల్ ఆఫీసర్స్ డా కె. సాయి సుష్మా, డా. పి కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడిం ది.

# కోడిసింగి గ్రామంలో సిల్వర్ మొక్కల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న కూటమినేతలు




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 5:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కోడిసింగి గ్రామంలో సిల్వర్ మొక్కల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని, మొక్కలు పెంచడం వల్ల కలిగే ఉపయోగాలను వాటి విశిష్టతను ప్రజలకు వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజుపంచాయతీ అధ్యక్షులు మధు కుమార్,ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశీ, వనపల ఈశ్వరరావు యూత్ అధ్యక్షులు,టీడీపీ పంచాయతీ అధ్యక్షులు అరడ గాబ్రియేల్ యూనిట్ ఇంచార్జీ ముర్ల భూపతి, వీఆర్పీలు వెంకట రావు, కాంతారావు.లైజన్ వర్కర్ లోత గంగరాజు పంపిణీ కార్యక్రమంలో ప్రజలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి" అన్నారు.

# పాత్రికేయులకు అక్రిడేషన్ మంజూరు చేయాలి...!

- కొయ్యూరు తాసిల్దార్ కు మండల పాత్రికేయులు వినతి



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 5 :**వర్కింగ్ జర్నలిస్టులందరికీ నూతన అక్రిడిటేషన్లు వెంటనే మంజూరు చేయాలని ఏపీయూడబ్ల్యూహెచ్ చింతపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి. పద్మరాజు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర పిలుపుమేరకు చేపట్టిన రాష్ట్రవ్యాప్త వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా కొయ్యూరు మండల ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టులు డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామికి తమ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పద్మరాజు మాట్లాడుతూ...గతంలో రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు 23,000 మందికి అక్రిడిటేషన్లు ఉండగా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వివిధ కారణాలను కుంటి షాకు గా చూపుతూ తొమ్మిది వేలకు కుదించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా వర్కింగ్ జర్నలిస్టు అందరికీ నూతన అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన నేటికీ కొత్త అక్రిడేషన్లపై దృష్టి సారించలేదని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు మూడు పర్యాయాలు పాత అక్రిడిటేషన్ లనే పొడిగిస్తూ కాలయాపన చేయడం వల్ల వేలాదిమంది అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టులకు అందే రాయితీలను సౌకర్యాలను పొందలేకపోతున్నారన్నారు. తక్షణం కూటమి ప్రభుత్వం స్పందించి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ లో ఉన్న అడ్డంకులను తొలగించి మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని, రాష్ట్ర, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ లలో జర్నలిస్టుల యూనియన్ కు ప్రాతినిధ్యం కల్పించాలని, అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కొయ్యూరు మండల సీనియర్ పాత్రికేయులు ఎస్వీ రమణమూర్తి, ఎం దొరబాబు, కె సత్యనారాయణ, టీ లవకుశ, పి సత్యనారాయణ, జంపా సురేష్ రెడ్డి, పందిరి.సత్యనారాయణ, వర సూర్య జె సత్యనారాయణ, ఎన్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీ కృషి

- క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం
- ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులతో మంత్రి నాదెండ్ల మనోహర్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 5 :**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీ కృషి చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు మంగళవారం జర్నలిస్టుల కోర్కెల దినాన్ని విశాఖ జిల్లా జర్నలిస్టులు పాటించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ను కలిసి సమస్యలను వివరించారు.అనంతరం విశాఖ జిల్లాకు విచ్చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసి రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ప్రధానంగా కొత్త అక్రిడిడేషన్లు ఇవ్వకపోవడం వల్ల చాలామంది జర్నలిస్టులు నష్టపోతున్నారని వివరించారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను కొన్ని రకాల ఆరోగ్య సమస్య లకు గుర్తించడం ద్వారా పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు.కూటమి ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైర్డ్ జర్నలిస్టులకు రూ. 10వేలకు తగ్గకుండా పెన్షన్ సదుపాయం కల్పించాలని, గతంలో మాదిరిగానే ప్రెస్ అక్రిడేషన్ల కమిటీలలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని,ప్రమాద బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా నగర అధ్యక్షులు కె.రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి రావులవలస రామచంద్ర రావు తదితరులు జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ప్రెస్ అక్రీడేషన్ల సమస్య పరిష్కారానికి సబ్ కమిటీని నియమించింది అని అందులో మంత్రి కందుల దుర్గేష్ ఉన్నారని గుర్తు చేశారు. ఇతర సమస్యల పరిష్కారానికి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.చంద్రమోహన్, డి. హరినాథ్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చందు యాదవ్, గోగుల శ్రీనివాస రావు,సుధ,భరత్,మనభూమిసత్యనారాయణ,ఏపీయూడబ్ల్యూజే గాజువాక అధ్యక్షులు పరశురాం, జిల్లా కార్యవర్గ సభ్యులు రామనాయుడు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# జీవీఎంసీ స్థలాలను గుర్తించి అవి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని





- బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు , ప్లానింగ్ కార్యదర్శులు వారు చేపడుతున్న పనులు పై శ్రద్ధ వహించాలని
- నిబంధనల ప్రకారం భవనాలు నిర్మిస్తే పి జి ఆర్ ఎస్ కు ఫిర్యాదులే రావు.
- 2వ జోన్ సమీక్షలో ప్లానింగ్ అధికారులను ఆదేశించిన కమిషనర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 5 :** భవన నిర్మాణదారులు భవనాలు నిర్మాణ పనులు చేపట్టినప్పుడే వారికి ఇచ్చిన ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టేలా పూర్తి అవగా హన కల్పించినట్లయితే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులే రావని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవా రం ఆయన జీవీఎంసీ 2వ జోన్ జోనల్ కార్యాల యంలో జోనల్ కమిషనర్ కె .కనకమహాలక్ష్మితో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ భవనాలు నిర్మాణ పనులు చేపట్టినప్పుడు నిబంధనల ప్రకారం భవనాల నిర్మాణం చేపట్టేలా భవన నిర్మాణాదారులకు అవగాహన కల్పించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ స్థలాలను గుర్తించి అవి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు , ప్లానింగ్ కార్యదర్శులు వారు చేపడుతున్న పనులు పై శ్రద్ధ వహించి విధులు నిర్వహించా లన్నారు. ప్రతిరోజు ప్లానింగ్ కార్యదర్శులు వార్డు సచివాలయాల పరిధిలో పర్యటిస్తూ ఆక్రమణలు,అనధికార కట్టడాలను నిరోధించ డంతోపాటు ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపడుతున్నది లేనిది పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ , ప్రైవేటు స్థలాలను గుర్తించాలని, భవన నిర్మాణదారులు నూతన నిర్మాణాలు చేపట్టి నప్పుడు ఆ భవనానికి గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు, మెటీరియల్ వెయ్యకుండా చూడా లని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశిం చారు.పారిశుద్ధ్య విభాగం మెకానికల్ విభాగ ము నుండి పారిశుద్ధ్య కార్మికుల కు పుష్ కార్డుల పంపిణీ ఏ విధంగా చేస్తున్నారని కమిషనర్ ఆరా తీశారు. పుష్ కార్డులు పూర్తి స్థాయిలో వినియోగపడేలా ఏ విభాగంలో పుష్కార్టులు గుట్టలగా ఉంచకుండా పారిశుధ్య కార్మికులకు చేరాలని, పాత పుష్కార్టులను మరమ్మతులు చేపట్టి వెంటనే అవి వినియో గపడేలా కార్మికులకు అందించాలని ఆదేశించా రు. వ్యర్థాలు ఎక్కువగా ఉన్న జివిపి (గార్బేజ్ వల్ల పాయింట్) ప్రదేశాలను గుర్తించి వాటిని తరచుగా మారుస్తూ పూర్తిగా తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జోనల్ పరిధిలో ఎన్ని చికెన్ దుకాణాలు ఉన్నాయని వాటి నుండి వచ్చే వ్యర్థాలపై ఆరా తీస్తూ చికెన్ వ్యర్థాలు కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాల ని తరలించే ఆ వాహనాలకు జిపిఎస్ సిస్టం అమర్చాలని ఆదేశించారు. వర్షాకాలన్నీ దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్ప్రేయింగ్, ఫాగింగులతో పాటు ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన లను వార్డ్ కార్పొరేటర్ ను భాగస్వామ్యం చేస్తూ పనులు చేపట్టాలన్నారు. పశువులు వీధి కుక్కలు పందులు, మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని నిరోధిం చేందుకు చర్యలు చేపట్టాలని, రోడ్లు కాలువలు గెడ్డలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ప్రజారో గ్య అధికారులను ఆదేశించారు.రెవెన్యూ విభాగం: ఆస్తి పన్ను, నీటి చార్జీలు, అద్దెలు, ఆశిలు మొదలైనవి శత శాతం వసూలే లక్ష్యంగా రెవిన్యూ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు కొత్త అసెస్మెంట్లను గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకురావడంతో పాటు నిత్యం వార్డులలో పర్యటించాలన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి ఇంటి పన్ను పేరు మార్పు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చేపడుతు న్నందున అక్కడనుండి జాబితాను ఎప్పటికప్పు డు తెప్పించుకొని పరిశీలించాలన్నారు.

యు సి డి విభాగం: టిడ్కో గృహాల లబ్ధిదారులకి కేటాయించిన గృహాలలో వారు నివసించేందుకు నిరాకరిస్తే అటువంటి వారి జాబితాను తయా రుచేసి వారి నుండి గృహాన్ని ఉపసంహరించు కునే పత్రాన్ని తీసుకోవాలన్నారు.మొక్కల విభాగం వార్డులో ఖాళీ స్థలాలను గుర్తించి ప్రతి వార్డ్ లో ఒక పార్కు ఏర్పాటు చేసేందుకు కొత్త ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశిం చారు. ప్రస్తుతం ఉన్న పార్కులను నివాస సంక్షేమ సంఘం సభ్యులు నిబంధన ప్రకారం నిర్వహించేలా చూడాలన్నారు. సెంటర్ మీడియన్ ల లో పచ్చదనం పెంపొందించేం దుకు ప్రతి 500 మీటర్లకు ఒక కార్మికుడిని ఏర్పాటు చేయాలని, సెంటర్ మీడియన్ లలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాల ని, మొక్కలను ఎప్పటికప్పుడు ట్రిమ్మింగ్ చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, పాడైన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అధికారు లను ఆదేశించారు. సెంటర్ మీడియన్ లు నిర్వహణ సక్రమంగా నిర్వహించే టట్లు సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించాలన్నారు.

ఇంజనీరింగ్ విభాగం: ప్రస్తుతం వార్డులో చేపడుతున్న పనులు పై కమిషనర్ ఆరా తీస్తూ పనులు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించాలని అధికారులకు సూచించారు. వార్డులలో ట్రాఫిక్కు అంతరా యం ఉన్నచోట్ల రోడ్డు విస్తరణ,జంక్షన్ల అభివృ ద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వీధి దీపాల లోపాలను సవరిస్తూ వాటి నిర్వహణ పనులు చేపట్టాలని, నీటి నాణ్యత పరీక్షలు ఎప్పటికప్పుడు నెరవేస్తూ ప్రజలకు తాగునీరు అందించా లన్నారు. తదుపరి యు జి డి కనెక్షన్ పై ఇంజనీ రింగ్ అధికారులను ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరులు శ్రీధర్, శాంతిరా జు, సుధాకర్, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు సీతారామరాజు, అన్నమ నాయుడు, ఏసిపి తిరుపతిరావు, టిపిఓ బాలరాజు, ఏపీడి శ్రీరామ్, రెవిన్యూ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, ఆర్టికల్చర్ ఆఫీసర్ అర్చన, సహాయకి ఇంజనీరు సురేష్, సానిటరీ సూపర్వైజర్ శ్రీనివాసరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పోలీసు కుటుంబానికి 'చేయూత' అందజేత

రూ.1,48,600/- ల చెక్ ను అందజేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఆగస్టు 5** :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఆర్మ్ డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబులుగా పని చేసి, ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన నర్సింహ పట్నాయక్ కుటుంబానికి 'చేయూత'ను అందించేందుకు జిల్లా పోలీసుశా ఖలో పని చేసే పోలీసు అధికారులు, సిబ్బంది అందించిన రూ.1,48,600/-ల చెకన్ను అతని సతీమణి శ్రీమతి స్వర్ణలత పట్నాయక్ గార్కి జిల్లా ఎస్పీవకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 5న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత నగదును ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత" గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమ త్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఓ పి.శ్రీనివాసరావు, ఆఫీసు సూపరింటెం డెంట్ టి.రామకృష్ణ మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగాల ఏజన్సీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఆగస్టు 5 :**డిప్లమా, ఇంజనీరింగు, డిగ్రీ మరియు టెక్నికల్ గ్రాడ్యుయేట్లును లక్ష్యంగా చేసుకొని విదేశాల్లో ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని నమ్మించి మోసాలకు పాల్పడే ముఠాలు, ప్రైవేటు సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిరుద్యోగ

యువతకు, ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 5న పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – డిప్లమా, ఇంజనీరింగు, డిగ్రీ, టెక్నికల్ గ్రాడ్యుయేట్లును

లక్ష్యంగా చేసుకొని విదేశాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మించి, మోసాలకు పాల్పడే ఏజన్సీలు, ముఠాలు పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల కాలంలో నిరుద్యోగులకు విదేశాల్లో ఉపాధి

కల్పిస్తామని, లక్షల్లో జీతాలు చెల్లిస్తామని, ఆశావహుల నుండి పెద్ద మొత్తంలో నగదు తీసుకొని మోసాలకు పాల్పడుతున్నట్లుగా కొన్ని సంఘటనలు ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో వెలుగు చూసాయన్నారు. యువత ఆసక్తిని గమనించి కొన్ని ఏజన్సీలు, ముఠాలకు సంబంధించిన వ్యక్తులు నిరుద్యోగులను ఆకర్షించేందుకు కొన్ని సందేశాలను వాట్సాప్,

టెలిగ్రాం యాప్లలో పంపి, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మిస్తారన్నారు. విదేశాల్లో పని చేయుటకు ఆసక్తి కనబర్చిన యువతకు కొన్ని కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించి, ఆసక్తి, చదువుతో సంబంధం లేని ఉద్యోగాల్లో నియమించి, వారితో సైబరు నేరాలు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయిస్తారన్నారు. వారి ఇష్టంతో పని లేకుండా సైబరు నేరాల్లోను, చట్ట వ్యతిరేక కార్యకలాపా ల్లోను భాగస్వాములను చేస్తారన్నారు. కొన్ని మాసాల్లో అన్ని విషయాలు చక్కబడతాయని నమ్మిస్తారన్నారు. ఈ తరహా ఉద్యోగాలు చేసేందుకు ఆసక్తి కనబర్చని ఉద్యోగుల నుండి పాస్పోర్టులను, ఇతర విలువైన డాక్యుమెంట్లు, డబ్బులను స్వాధీనం చేసుకొని, వారిని గుర్తుతెలియని ప్రాంతాలకు తరలించి, డార్క్ రూమ్స్ లో నిర్భందించి, శారీరక, మానసిక వేధింపులకు పాల్పడతారన్నారు.

కావున, ఇటువంటి ప్రైవేటు ఏజన్సీలు, సంస్థలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, విదేశీ ఉద్యోగాల మోజులో భోగస్ ఏజన్సీలు,

ముఠాల ఉచ్చులో చిక్కుకోవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రజలకు పిలుపునిచ్చారు.

విదేశాల్లో ఉద్యోగాలు చేయాలన్న ఆసక్తి ఉన్న యువత ముందుగా తమకు ఉపాధి అవకా శాలు కల్పిస్తామన్న సంస్థలు, ఏజన్సీల గురించి తెలుసుకోవాలని, ఆయా సంస్థల గురించి విచారణ చేసుకొని, పూర్తిగా సంతృప్తి చెందిన తరువాతనే ముందుకు వెళ్ళాలన్నారు. అవస రమైతే స్థానిక పోలీసుల సహాయం తీసుకో వాలని ప్రజలతను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

# అత్యంత వైభవంగా శ్రీ స్వామివారి బేడా తిరువీధి





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 5 :** నమో నారసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం అందు మంగళవారం సింహాద్రి అప్పన్న సన్నిధిలో ఈరోజు ఏకాదశి సందర్భంగా వైభవంగా శ్రీ స్వామివారి బేడా తిరువీధి అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఈ ఉత్సవంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆధ్వర్యంలో మనమిత్ర వాట్సప్ పై అవగాహన ర్యాలీ



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఆగస్టు 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రాంలో ఎంపీడీవో ఉమామహే శ్వరరావు స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర,ఏవో ఇమ్మానుయేల్ లతో కలిసి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మనమిత్ర వాట్సాప్ నెంబర్ 9552300009 ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకొని ఉంచుకోవాలని, తెలిపారు. మనమిత్ర వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందవచ్చునని, అనగా రెవెన్యూ సేవలు, డిజిటల్ కాపీ లేదా రసీదుల డౌన్లోడ్, ఎలక్ట్రిసిటీ బిల్ పేమెంట్,ఈ ధృవీకరణ పత్రాలు, రసీదులు లేదా అక్నాలెడ్జిమెంట్లను పొందటానికి మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ ఎంత ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కిట్లంగి బాలకృష్ణ, వార్డు సభ్యులు అంజి, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, వైసిపి నాయకులు కృప, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి.

**చింతపల్లి డివిజన్ ఏపీడబ్ల్యూజే డిమాండ్**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 5 :**రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏపీ డబ్ల్యూజే పిలుపుమేరకు చింతపల్లి జర్నలిస్టులు డిమాండ్స్ నిర్వహించారు. మంగళవారం వివిధ సమస్యల తో కూడిన వినతి పత్రం స్థానిక తహసిల్దార్ ఆనంద్ కుమార్ వినతి పత్రాన్ని అందజేసి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ పాత్రికేయులకు అక్రిడేషన్ పునరుద్ధరించాలని, అలాగే గిరిజన గిరిజనేతర పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను ఆయా విభాగాలు కేటాయించాలని కోరారు. అనేకమంది పాత్రికేయులు ఇప్పటికీ అద్దె గృహాల్లో ఉంటూ ప్రజల సమస్యలను వెలికితీస్తున్నారని అన్నారు. ప్రతి సమస్యను వెలికి తీసే పాత్రికలకు నిలువ నీడ లేకుండా ఉన్నందున ఇళ్ల స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే పాత్రికేయ వృత్తిలో దశాబ్దాల కాలాలపాటు పనిచేసి ప్రస్తుతం ఆవసాన దశలో ఉన్న పాత్రికేయులకు పురుగు రాష్ట్రం తెలంగాణలో అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తహసిల్దార్ ఆనంద్ స్పందించి సమస్యలపై నివేదికను ఉన్నత అధికారులకు సమర్పించి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు



వనరాజు, దయానంద్, కాసిం వల్లి, రమణ, చింతపల్లి పాత్రికేయ బృందం పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకై సర్పంచ్ లు చేపట్టిన చలో విజయవాడ విజయవంతం.







- అమరావతిలో పంచాయతీ కమిషనర్ ను కలసి సమస్యను విన్నవించిన సర్పంచ్ లు.

**చింతపల్లిపెన్ పవర్ ఆగస్టు5** - 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయక పోవడాన్ని నిరసిస్తూ సర్పంచ్ ల చలో విజయవాడ కార్యక్రమంలో మండలానికి చెందిన సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు స్థానిక పాత్రికేయులతో ఫోన్లో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సర్పంచ్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తాడేపల్లిగూడెం కమిషనర్ కార్యాలయం 15వ ఆర్థిక సంఘం నిధులు1121 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పంచాయతీ నిధులు జమ చేయకపోవడాన్ని నిరసిస్తూ మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్ లు వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యంలో చలో విజయవాడ పంచాయతీ కమిషనరేట్ కు వెళ్లి తమ నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ త్వరలోనే 15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి తమ్మంగుల, బలపం, పెద్ద బరడ సర్పంచ్ లు సలమితి లక్ష్మయ్య, కొర్ర రమేష్ నాయుడు, సమిడి గోపాల్, లతోపాటు కొత్తపాలెం ఉప సర్పంచ్ పాంగి మోహన్ రావు, వైకాపా మండల ప్రధాన కార్యదర్శి వనగల బెన్నిబాబు, లంబసింగి మాజీ సర్పంచ్ కోర్రా రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న నిత్య అన్న ప్రసాదం తనిఖీ చేసిన ఈఓ వేంద్ర త్రినాథ రావు

- భక్తుల సంతృప్తి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచన





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 5 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానంలో మంగళవారం ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాథరావు అప్పన్న నిత్య అన్న ప్రసాదాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులతో నేరుగా మాట్లాడి, అన్న ప్రసాదం రుచి, నాణ్యత గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా భక్తులు అన్న ప్రసాదం చాలా బాగుందని చెప్పడంతో ఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, భక్తులకు వడ్డించే సాంబార్, మజ్జిగ, కూరలను ప్రత్యేకంగా పరిశీలించారు. అన్న ప్రసాదం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులకు స్పష్టం చేశారు. భక్తులు ఆలయానికి వచ్చినప్పుడు వారికి సంతృప్తి కలిగేలా సేవలు అందించాలని ఆయన అన్నారు. అంతేకాకుండా అన్న ప్రసాదం మొదటి పంక్తిలో ఉన్న భక్తుడి నుంచి చివరి పంక్తిలో ఉన్న భక్తుడి వరకు ఒకే రకమైన నాణ్యతతో ఉండేలా చూడాలని సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తికి తెలిపారు. ఈ తనిఖీలో అన్న ప్రసాదం నాణ్యతపై భక్తులు సంతృప్తిగా ఉన్నారని తెలుసుకుని ఈఓ హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీ స్వామివారి తులసీ దళార్చన







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్ట్ 5 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి తులసీ దళార్చన వైభవంగా నిర్వహించారు. ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాలతో అత్యంత వైభవంగా తులసీ దళార్చన జరిగింది. దీంట్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా తులసీ దళార్చన అత్యంత వైభవంగా, నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి తులసీ దళార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో భక్తులు పాల్గొని తరించారు.

## సింహాచలంలో లడ్డు ప్రసాదం తయారీ డెమో







- దేవాలయాల్లో ఒకే ప్రామాణికత లక్ష్యంగా నిర్వహణ
- ఈవో వేంద్ర త్రినాథరావు వివరణ

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 5 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ గొల్లపూడి విజయవాడవారి ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో లడ్డు ప్రసాదాన్ని ఒకే ప్రామాణికతతో తయారు చేయడం కోసం ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాథరావు సమక్షంలో స్వామివారి ప్రసాదం తయారీ డెమో జరిగింది. ఈ డెమోలో ఉపయోగించిన దిట్టం సెనగపిండి 10 కిలోలు,
పంచదార 20 కిలోలు, నెయ్యి 6 కిలోలు, జీడిపప్పు 00:750 గ్రాములు, కిస్మిస్ 00:500 గ్రాములు, ఇలాచి పొడి 00:75 గ్రాములు, పచ్చకర్పూరం 00:15 గ్రాములు, జాజికాయ 00:15 గ్రాములు
పై తెలిపిన దిట్టం ప్రకారం లడ్డు తయారీ డెమోలో
ఈఓ వేంద్ర త్రినాథరావు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఏఈఓ వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణాధికారులు పాలూరి నర్సింగరావు మరియు బలువు శ్రీనివాస్ లడ్డు తయారీ డెమోలో పాల్గొన్నారు. ఈ లడ్డూలను స్వామివారి కైంకర్యంలో ఉండే వైష్ణవ స్వాములు తయారు చేశారు. ఈ సందర్భంగా ఈఓ వేంద్ర త్రినాథరావు మాట్లాడుతూ దేవాదాయ శాఖ కమిషనర్ గొల్లపూడి విజయవాడ గారి ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో లడ్డూలను ఒకే విధంగా, స్థిరమైన నాణ్యతతో తయారు చేయాలన్న ఉద్దేశంతో ఈ డెమో నిర్వహించబడిందని పేర్కొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 5 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

- డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను మండల ఎంపీడీవో, తహసిల్దార్ కు అందజేత.
- మండల ఏపీయూడబ్ల్యూజే సభ్యులు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 05.** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని మండల తహసిల్దార్ కోట శంకర్రావు, ఎంపీడీవో వి సూర్యనారాయణమూర్తిలకు ఏపీయూడబ్ల్యూజే ముంచంగిపుట్టు మండల సభ్యులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల ఏపీయూడబ్ల్యూజే సభ్యులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా వర్కింగ్ జర్నలిస్టులకు మంజూరు చేయవలసిన అక్రిడేషన్ కార్డులు తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల పిలుపు మేరకు మండల కేంద్రంలో గల మండల తహసిల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశామన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న పాత్రికేయులకు సొంత గృహములేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కూటమి ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పొడిగించకుండా ప్రతి పాత్రికేయునికి కొత్త అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని, రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలో వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. జర్నలిస్టుల ప్రమాద భీమను తక్షణమే పునరుద్ధరణ చేయాలని, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ కు జర్నలిస్టులకు ఉపయోగకరంగా ఉండేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హెల్త్ స్కీమ్ అమలులో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించలన్నారు. ఇతర రాష్ట్రాల్లో విశ్రాంత పాత్రికేయులకు అమలు చేస్తున్న పెన్షన్లను ఆంధ్ర రాష్ట్రంలో సైతం అమలు చేయాలని, ప్రజా సమస్యలను వెలికి తీసే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రాలను అందజేశామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మండల అధికారులు జిల్లా కలెక్టరుకు నివేదిక అందజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పి విజయ వెంకట్, బి శ్రీనివాసరావు, కాంతరు మోహన్, సర్ని సురేష్, బి ప్రసాద్ రావు, కిముడు రాంబాబు, రెయ్యల భూషణ్, పాంగి పులి రాజు, కూడ అనిల్ కుమార్, పాంగి భాస్కర్, ఉదయ్ కుమార్, కూడ మోహన్, జి కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి

- ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు5:** జర్నలిస్టుల సంక్షేమంతో ముడిపడిన అక్రెడిటేషన్ కార్డులను ఇక పొడిగించ కుండా తక్షణమే కొత్త కార్డులివ్వాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ డిమాండ్ చేసింది. స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా శాఖ, జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రెస్ క్లబ్ తాడేపల్లి గూడెం సంయుక్త ఆధ్వర్యంలో యూనియన్ మంగళవారం ధర్నా నిర్వహించారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురలీకృష్ణ, జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు సుందరనీడి వెంకట లక్ష్మయ్య, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రంగ సురేష్, ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు, కోశాధికారి శీలి రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి గారపాటి ప్రసాద్, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు షేక్ ఖాదర్, చిక్కాల రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు పాలడుగు సతీష్, అడపా సూర్య ప్రకాష్, యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోలాటి మోషేబాబు, బాసంశెట్టి బాల బాలాజీ తదితర ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద కొద్దిసేపు నినాదాలు చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కతీబ్ కౌసర్ భానోకు ఏపీయూడబ్ల్యూజే డిమాండ్లు, జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐజేయు జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్ మాట్లాడుతూ కొత్త అక్రెడేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో జర్నలి స్టులు అనేక విధాలుగా నష్టపోతున్నారన్నారు. జర్నలిస్టుగా అర్హత కలిగిన వారికి కూడా కార్డులు లేక అనేక ప్రయోజనాలు కోల్పోతున్నారన్నారు. తక్షణమే నూతన అక్రిడేషన్ పాలసీని ప్రకటించి కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భీమా, ప్రమాద బీమా, ఇళ్ల స్థలాలు, పెన్షన్ వంటి సదుపాయాలను కల్పించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురలీకృష్ణ మాట్లాడుతూ తాత్సారం చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గజపతి ప్రసాద్ మాట్లాడుతూ కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోతే యూనియన్ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రంగ సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎంతో కీలకమైన అక్రిడిటేషన్ కార్డులను తక్షణమే కొత్తవి ఇవ్వాలని కోరారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జి బాబు మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవా శివప్రసాద్, ఏ.వి. నరసింహారావు, పెద్దోజు మురళి, ఏ.వి.రామరాజు, బూర్గుల భాను శ్రీనివాస్, వానపల్లి పుండరీకాక్షుడు, కే.ఆశీర్వాదం, మార్లమూడి ఏసుదాసు, చింతకాయల దొరబాబు, జి.ఎం.రాజు, కాసాని వెంకటరత్నం, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, కొత్తపల్లి గోపీచంద్, చిట్రోజు కృష్ణ, ఆకుల రమేష్, గంటా శ్రీను, గంటా శివ, మేకా ఆదినారాయణ, ఐతం ప్రసాద్, కే.శ్రీనివాస్, సతీష్, కమల్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పదివేలు మాకొద్దు - ఉపాధి కల్పించండి

- ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ చేపట్టిన ఆటో డ్రైవర్లు






**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 05 :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్న కారణంగా ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ గోకవరంలో శ్రీజైదుర్గా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు తమ ఆటోలతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ వద్ద ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళా శక్తి పథకం ద్వారా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నదని, అయితే ఆటోల్లో ప్రయాణించే వారిలో డెబ్బై శాతం మహిళలే ఉంటారని మహిళలకు ఉచిత బస్సు కారణంగా ఆటో డ్రైవర్లు తమ ఉపాధిని కోల్పోనున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా 10వేల రూపాయలు అందిస్తుందనే వార్తలు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతిఏటా 10వేల రూపాయలు అందించేదని అయితే ఆ సమయంలో ఉచిత బస్సు పథకం లేదని, మాకు ఈ ప్రభుత్వం అందిస్తానంటున్న పదివేలు ఒక్క నెలకే సరిపోతాయని మిగిలిన పదకొండు నెలలు పస్తులు ఉండాలని అందుకే ఈ ప్రభుత్వం పదివేలు ఇవ్వడం కంటే ఉపాధి అవకాశాలు కల్పించి రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈమేరకు వినతిపత్రాన్ని ఆటోడ్రైవర్లు స్థానిక తహసీల్దార్ రామకృష్ణకు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, రంప ఎర్రంపాలెం, ఇందుకూరుపేట తదితర గ్రామాలకు చెందిన ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# 3 రోజులు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 5 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ సమన్వయంతో, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్స్ విహెచ్ఎ లు కోసం ప్రత్యేకంగా మూడు రోజుల పాటు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణా కార్యక్రమం ముమ్మిడివరం డివిజన్ పరిధిలోని కందికుప్ప గ్రామంలో, సహాయ వ్యవసాయ సంచాలకులు గౌతమ్ కుమార్ అధ్యక్షతన, మండల అగ్రికల్చర్ అధికారులు మృదుల, వాణి, ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

కందికుప్ప గ్రామం లో ఎన్ ఎఫ్ ఏ అనంతకుమార్ ఆధ్వర్యంలో ఎం టి దుర్గారావు , ఎం టి ఏడుకొండలు ఏటీఎం ఎనీ టైం మనీ ఏ గ్రేడ్ మోడల్ ని, వి ఏ ఏ, వీహెచ్ఏ లకు ఫీల్డ్ విజిట్ చేయించడం జరిగింది. ఈ మోడల్ గురించి వి ఏ ఏ , విహెచ్ఎ లకు వివరించడం జరిగింది. శాంతకుమార ఈ మోడల్ లో 20 సెంట్లు భూమిలో పలు రకాల కూరగాయలను క్రమ పద్ధతిలో నాటుకోవడం ద్వారా రైతుకు మంచి అదనపు ఆదాయం లభిస్తుందని వివరించడం జరిగింది. కందికుప్ప గ్రామంలోని పి ఎం షాప్ సందర్శించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో అతి ముఖ్యమైన ఇన్పుట్ తయారీ విధానాలను వివరించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్లాట్లు క్రమబద్ధీకరణపై అవగాహన సదస్సు



**అమలాపురం, పెన్ పవర్ ఆగస్టు 5 :** అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)పై మంగళవారం అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అముడా) కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా లైసెన్స్డ్ సర్వేయర్లు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్లానింగ్ ఆఫీసర్ ఎ. సత్యమూర్తి ఎల్ఆర్ఎస్ పథకం ప్రకారం వర్తించే నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియపై విపులంగా వివరించారు. ఈ పథకం ద్వారా అనధికార లేఅవుట్లను చట్టబద్ధంగా క్రమబద్ధీకరించుకోవచ్చని, దరఖాస్తుల కోసం అక్టోబర్ 24 చివరి తేదీ అని తెలిపారు.

అముడా పరిధిలో అనేక అనధికార లేఅవుట్లు ఉన్నాయని, యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అల్లాడ స్వామినాయుడు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచారం జరగాలన్నారు.

ఈ సదస్సులో అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ పి. ఉమామహేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల యాజమాన్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలి.





- పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏఓ,నాగం సుధామాధురి.

**కిర్లంపూడి,పెన్ పవర్, ఆగస్టు 5:** ఎరువుల యాజమాన్యం పై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి తెలియజేశారు. మంగళవారం కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం నాట్లు వేస్తున్నందున నాట్లు ముగిసిన తర్వాత వేయవలసిన ఎరువులు యాజమాన్యం గురించి రైతులకు విపులంగా వివరించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు గట్ల మీద వేసుకోవడానికి కంది విత్తనాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది,పలువురు రైతులు పాల్గొన్నారు.

# 3.61టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 5:** అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం అధికారులు పట్టుకున్నారు. దీనికి సంబంధించి జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం అశోక్ లేలాండ్ వాహనంలో ఏలేశ్వరం వైపు నుంచి గోకవరం వైపు అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు డీఎస్ఓకి సమాచారం రావడంతో ప్రత్తిపాడు డీటీసీఎస్ నిఘా పెట్టి జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో పట్టుకున్నట్లు తెలిపారు. వ్యాన్ తనిఖీ చేయగా అందులో 3,610 కేజీల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారన్నారు. దీని విలువ రూ.1,67,026 ఉంటుందన్నారు. వ్యాన్లో ఉన్న పెద్దాపురం మండలం గోరింట గ్రామానికి చెందిన కె.బాలరాజు, ఎం.రవితేజను అరెస్టు చేసి వ్యాన్ ను జగ్గంపేట పోలీస్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, ఎంఎస్ఓ సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల హక్కులను వెంటనే అమలు చేయాలి

## కొత్తపేటలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆందోళన





**కొత్తపేట,పెన్ పవర్ ఆగస్టు 5:** జర్నలిస్టుల హక్కులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ జర్నలిస్టులు మంగళవారం కొత్తపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. జర్నలిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, అక్రిడిటేషన్ కార్డులను వెంటనే రీన్యువల్ చేయాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, సీనియర్ రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని నినాదాలు చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిణి శ్రీదేవికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరవలి వెంకటేశ్వరరావు, కార్యకవర్గ సభ్యులు దేగల బాబీ, నామాడి శివాజీ, ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు, కొండేటి గంగాధర్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ జర్నలిస్టులు కుంపట్ల త్రిమూర్తులు, జగతా రాంబాబు, పెనుమల్ల నాగు, దారపురెడ్డి సాయి మెహర్, అడపా ప్రసాద్, ముదునూరి ప్రసాదరాజు, చోడపనీడి ఏసు, తక్కెళ్ల అర్జున్, విళ్ళ విక్రమరావు, శ్రీఖాకోళ్ళపు బాబీ, బొరుసు సాయి, గుత్తుల రాజు, అత్తిలి చిరంజీవి, యలగన బాలకృష్ణ, పువ్వుల నవీన్, గంద్రోతు సురేష్, కాళ్ళకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్డన్ సెర్చ్ లో 26 బైకులు స్వాధీనం

**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 05:** స్థానిక డ్రైవర్స్ కాలనీలో మంగళవారం ఉదయం 50 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ లో ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేని 26 మోటార్ బైకులను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై విఎన్వీ పవన్ కుమార్ తెలిపారు.



# రైతులకు ప్రభుత్వ సేవల అందుబాటుకు ఆధార్-పట్టా లింకింగ్ తప్పనిసరి

- గ్రీవెన్స్ దరఖాస్తుల కోసం అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచన
- టిడిపి మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు ప్రకటన



**రాజవొమ్మంగి పెన్ పవర్ ఆగస్టు 5:** రాజవొమ్మంగి మండలంలోని రైతులు ప్రభుత్వ పథకాల నుండి లబ్ధి పొందాలంటే ఆధార్ మరియు పట్టా మధ్య లింక్ తప్పనిసరి అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఇటీవల వ్యవసాయ భూములకు కొత్తగా పట్టాలు పొందిన రైతులు తమ సమస్యలు, పత్రపూరక లోపాలను గ్రీవెన్స్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ

"ప్రభుత్వ పథకాలు, రైతుబంధు, పెట్టుబడి సాయం, ఇన్‌పుట్ సబ్సిడీలు తదితర ప్రయోజనాలు పొందాలంటే, ఆధార్ కార్డు మీ భూమి పట్టాకు తప్పనిసరిగా లింక్ అయి ఉండాలి. అదేవిధంగా, గ్రీవెన్స్ ద్వారా చేసే దరఖాస్తులలో ఆధార్, 1%దీ% లేదా పట్టా, తదితర పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. రైతులు తమ తమ గ్రామ సచివాలయాలలో వ్యవసాయ అధికారిని సంప్రదించి తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలి" అని సూచించారు. తమ నియోజకవర్గంలోని ప్రతి రైతు కేంద్రం నుండి, రాష్ట్రం నుండి నేరుగా అందే లబ్ధులను పొందే హక్కు కలిగి ఉన్నాడని, అందుకు అవసరమైన ప్రాథమిక పత్రాల సమీకరణలో ఎవ్వరూ నిర్లక్ష్యం చేయరాదని ఆయన స్పష్టంచేశారు. ప్రతి సచివాలయంలో అందుబాటులో ఉన్న వ్యవసాయ విభాగం ద్వారా రైతులు పత్రాల లింకింగ్, వివరాల సరిచూడడం, గ్రీవెన్స్ నమోదు వంటి అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

గ్రామస్థులు, రైతు సమితుల నాయకులు, వాలంటీర్లు కూడా ఈ విషయంలో సహకరించాలని కోరారు. ప్రజాప్రతినిధులుగా తాము ప్రజలకు వంతు సాయం చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

# ఈతకోట ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాగేశ్వరరావు హఠాన్మరణం

- విద్యుత్ శాఖలో విషాద ఛాయలు - పలువురు సంతాపం



**రావులపాలెం పెన్ పవర్ ఆగస్టు 5:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలానికి చెందిన ఈతకోట గ్రామ నివాసి, ప్రముఖ ఎలక్ట్రికల్ ఇంజనీర్ చిట్టూరి నాగేశ్వరరావు మంగళవారం ఉదయం హఠాత్తుగా మృతి చెందారు. శారీరక అస్వస్థత కారణంగా ఆయన ఆకస్మికంగా తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వార్తతో గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది.

నాగేశ్వరరావు విద్యుత్ శాఖలో ఎంతోకాలంగా సేవలందిస్తూ, మితభాషి, మృదుస్వభావంతో అందరి మన్ననలు పొందారు. ఉద్యోగ జీవితంలో ఆయన ప్రామాణికతకు పేరున్న వ్యక్తిగా పేరుగాంచారు. ఆయన మృతి విద్యుత్ శాఖ ఉద్యోగుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

మృతుని పార్థివ దేహానికి డిపార్ట్మెంట్ ఎస్.ఈ., డి.ఈ., వివిధ మండలాల ఏఈలు, ఇతర ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు నివాళులు అర్పించారు.

పార్థివ దేహాన్ని ఆయన స్వగృహానికి తీసుకురాగానే గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చి చివరి చూపు చూసి కన్నీటి నివాళులు అర్పించారు. ఆయన ఆకస్మిక మృతి గ్రామంలోని ప్రతి ఒక్కరినీ విషాదంలో ముంచేసింది.

భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ తీరని విషాదాన్ని తట్టుకునే బలాన్ని ప్రసాదించాలని ప్రజలు ఆకాంక్షించారు.

# అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న





**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 5:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలో ఎన్ ఆర్ ఐ కల్లేపల్లి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా టీం రాజేష్ కమిటీ సభ్యులు పసుపులేటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కాకినాడకు చెందిన శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ సభ్యులు, కాట్రావులపల్లి సేవా సమితి సభ్యులు సమక్షంలో 86 మంది యువకులు రక్తం దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో వైద్యులు వారి నుంచి రక్తాన్ని సేకరించారు. ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు రొట్టెలు, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వ్యాపార రీత్యా అమెరికాలో ఉంటున్న రాజేష్ సొంత గ్రామానికి ఎన్నో సేవలు చేస్తున్నారన్నారని అలాగే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగులు చేసే యువత గ్రామ అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. రాజేష్ టీం పవన్ మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన పుట్టినరోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సతీష్, గ్రామ సర్పంచ్ పిట్ట సుగుణరావు, మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, నీటి సంఘం అధ్యక్షులు కంటే రామారావు, బూరుగుపూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర , తోలాట వీరబాబు,

కాట్రావులపల్లి సేవా సమితి సభ్యులు మద్దూరి ప్రసాద్, సుంకర తారక్, పార్సి వేణు , కర్రీ శ్రీనివాస్ రెడ్డి, సముద్ర ఫ్లెక్స్ అండ్ ప్రింటింగ్ గణేష్ సభ్యులు, జన సైనికులు టీం రాజేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడు కాశీబాబుకి ఘన సన్మానం.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 5:**కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడిగా వీరంరెడ్డి కాశి బాబును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారథ్యంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ కాకినాడ జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు కిర్లంపూడి మండల అనుబంధ సంస్థల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో భూపాలపట్నం గ్రామంలో తన స్వగృహంలో మంగళవారం అనుబంధ సంస్థల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ప్రతి గ్రామం నుండి ఆయా గ్రామాల టిడిపి నాయకులు అనుబంధ సంస్థలు ఉండేటువంటి సభ్యులను ఎంపిక చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేయాలని చెప్పడంతో ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం తుది జాబితా ఎమ్మెల్యే నెహ్రూ అంద చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. జగ్గంపేట నియోజకవర్గం అబ్జర్వర్ కమిటీ సభ్యులు జనపరెడ్డి బాబు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోటగాంధీ, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు విచ్చేశారు,ఈ సందర్భంగా కాశీబాబు తోపాటు టిడిపి మండల ఉపాధ్యక్షులు ఆళ్ల శ్రీమన్నారాయణ,ప్రధాన కార్యదర్శిగా గొడే దొరబాబు. మండల కార్య నిర్వాహక కార్యదర్శులుగా జంపన రవి వర్మ. పెనగంట బాబ్జి. కాకిలేటి వెంకటరాజు. మండల కార్యదర్శి మూరా సత్తిబాబు. సేనాపతి రంగబాబు. నీలం వీరబాబు. మండల కోశాధికారిగా పిరాట్ల కృష్ణమూర్తిలను శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.కాశీ బాబుని కేకు కట్ చేసి నోరు తీపిచేశారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, క్లస్టర్ ఇంచార్జ్ పాతం శెట్టి మురళీకృష్ణ,గుడాల రాంబాబు, గండే కాశీ విశ్వనాథ్,మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ,కందా సత్యానందం,గండే రాయుడు, వీరవరం సొసైటీ డైరెక్టర్ నామ సాని తాసు,కానూరి కాసులు, కాసా సంతోష్,బూరయ్య టిడిపి కార్యకర్తలు,ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో ప్రభుత్వం

- శాసనసభ్యులు బొలిశెట్టి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్ట్5:**తాడేపల్లిగూడెం పురపాలక సంఘం సచివాలయం 1వ వార్డులో నిర్వహించిన ప్రజల చేతిలో ప్రభుత్వం,

దేశంలోనే తొలిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ఏర్పాటు ను మంగళవారం ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నేటి నుండి నియోజకవర్గం లో ప్రజలో వాట్సాప్ గవర్నెన్స్ పై విస్తృతంగా అవగాహన కల్పించి మరింత సేవలను అందించాలన్నారు. గ్రామ సచివాలయాల్లో మంగళవారం నుండి వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా ప్రజలు అవగాహన కల్పించడానికి భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా 550 సర్వీసులను ప్రజలు పొందవచ్చన్నారు. పేపర్ లెస్ గవర్నెన్స్ లో భాగంగా డిజిటల్ గవర్నమెంట్ సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ప్రజలకు వారి చేతుల్లో ఉన్న ఫోన్ ద్వారా వాట్సాప్ సేవలు అందించేందుకు శ్రీకారం పెట్టడం జరిగిందన్నారు. రెవిన్యూ మున్సిపల్ పంచాయతీ తదితర శాఖలకు సంబంధించి వాట్సప్ గవర్నమెంట్ సేవలను దీని ద్వారా పొందవచ్చునని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 50శాతం వాట్సాప్ సేవలను పూర్తిచేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, ఎమ్మార్వో సునీల్, వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, అడ్డగర్ల సూరి, చాపల రమేష్, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్ యాదవ్, దాగరపు శీను, పిడుగు నాగమోహన్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలి.



**కిర్లంపూడి,పెన్ పవర్,ఆగస్టు 5:** జర్నలిస్టులు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు జగ్గంపేట నియోజకవర్గం మండల కేంద్రమైన కిర్లంపూడి తహసిల్దార్ కార్యాలయం ఎదుట పలువురు పాత్రికేయులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కిర్లంపూడి మండల అధ్యక్షులు గండే కొండారావు ( నాని ) జిల్లా కమిటీ సభ్యులు నేదూరి లక్ష్మణ్ రావు,వైస్ ప్రెసిడెంట్ ముద్రగడ రమేష్, కోశాధికారి ఆడారి సురేంద్ర, సభ్యులు టి వి వి కృష్ణ, పడాల శివ తదితరులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ జె చిరంజీవికి అందజేశారు.

# మత్తుకు బానిసకాకండి...

- కపిలేశ్వరపురం హైస్కూల్లో మత్తు పదార్థాలపై అవగాహన...
- సైబర్ మోసాల నుంచి విద్యార్థులకు రక్షణ పాఠాలు -ఎస్ఐ హరీష్ కుమార్...



**కపిలేశ్వరపురం వెన్ పవర్ ఆగస్టు ఐదు:** భవిష్యత్‌కు పునాది అయిన విద్యార్థులు, మత్తు పదార్థాల ముప్పుకు గురికాకూడదని, సమాజానికి బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని స్థానిక అంగర ఎస్ఐ హరీష్ కుమార్ హితవు పలికారు. మంగళవారం కపిలేశ్వరపురంలో స్థానిక హైస్కూల్లో విద్యార్థులకు మత్తుపదార్థాల వినియోగం %-% దుష్ప్రభావాలు, నివారణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఇందులో సైబర్ నేరాలు, మహిళా భద్రత, యువతలో పెరుగుతున్న మత్తు వ్యసనాల ప్రమాదాలు వంటి కీలక అంశాలపై హరీష్ కుమార్ విద్యార్థులతో ప్రత్యక్షంగా చర్చించారు. చిన్న వయస్సులోనే యువత మత్తుకు బానిసలవుతున్నారు. సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరగాళ్లు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.ఈవిధమైన విషయాల్లో అప్రమత్తతే రక్షణ అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం మహిళా కానిస్టేబుల్ విజయలక్ష్మి, కానిస్టేబుల్ సత్యనారాయణ,హైస్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లిలో పవిత్రోత్సవాల రెండవ రోజు వైభవంగా





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు5:**కోనసీమ జిల్లా, వాడపల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అంకితమైన పవిత్రోత్సవాల రెండవ రోజు మంగళవారం వాడపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను తీర్చి దిద్దారు.

ఉదయం 9:15 గంటలకు విశ్వక్సేన పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పుణ్యాహవచనం, ప్రోక్షణ, పవిత్ర ప్రతిష్ఠ, ప్రధాన హోమములు, అష్టకళాశారాధన, మహాస్నపనము, నీరాజన, మంత్రపుష్పములు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో దేవతలకు విశిష్టంగా అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

సాయంత్రం 5:30 గంటలకు స్వస్తి వాచనము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, ప్రధాన హోమములు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ చక్రధర్ రావు దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి పట్టు



వస్త్రాలు సమర్పించారు.

అనంతరం పవిత్ర ఆరోహణ, నీరాజన, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వాడపల్లి ఆలయం భక్తులతో కళకళలాడింది.

# తోట త్రిమూర్తులు కు ఘన సత్కారం



**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 5** :మండలలానికి చెందిన ప్రజా ప్రతినిధులు , నాయకులు మంగళవారం మండపేటలోని ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంనికి వెళ్లి తమ అభిమాన నాయకుడిని ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూటం సత్యనారాయణ, జడ్పిటిసి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గున్నం భాను ప్రకాష్, ఎంపీటీసీలు యర్రంశెట్టి నాగేశ్వరరావు, మేడిశెట్టి దుర్గారావు, నాయకులు వాసంశెట్టి విష్ణు, చోడే నాని బాబు,పోలిశెట్టి గణేష్, కొప్పిశెట్టి కిషోర్, యర్రంశెట్టి నాగేంద్ర, రాయుడు జగపతి, దళిత నాయకుడు పాలింగి శ్రీను తదితరులు తమ అభిమానాన్ని చాటుకున్నారు

# కిర్లంపూడి మండలం టిడిపి కార్మిక విభాగం అధ్యక్షులుగా కానూరి కాసులు.



**కిర్లంపూడి, పెన్ పవర్ ఆగస్టు 5:** కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడిగా ఎస్ తిమ్మాపురం గ్రామానికి చెందిన కానూరి గంగాధర్ (కాసులు) ను జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈ సందర్భంగా కాసులు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో కిర్లంపూడి మండలం కార్మిక విభాగం అధ్యక్షులుగా నియమించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ కి, మండల అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. మండలంలోని కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నవీన్ కుమార్ ల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కాసులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏలేశ్వరం బిజెపి నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 5:** స్థానిక షిరిడి నగర్ లో జిల్లా బిజెపి మాజీ ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకటరావు స్వగృహం నందు పార్టీ కార్యాలయంలో బిజెపి నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక మంగళవారం నిర్వహించారు. ఏలేశ్వరం రూరల్ మండల కార్యవర్గ విస్తరణ సమావేశం లో భాగంగా రూరల్ మండల అధ్యక్షుడు నీలి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, జిల్లా బిజెపి పూర్వ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, జిల్లా మాజీ సైనిక విభాగ కన్వీనర్ కర్రి ధర్మరాజు, ఏలేశ్వరం రూరల్ మండల పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజా లో సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల వైస్ ప్రెసిడెంట్లు గా కొప్పిశెట్టి సత్యనారాయణ , పతివాడ వెంకటేశ్వరరావు, దాసం వి.వి సత్యనారాయణ , ఆలేటి నాగేశ్వరరావు, పేకేటి నాగేశ్వరరావు , ఎలుగుబంటి సూరిబాబులు ఎన్నికయ్యారు. అలాగే మండల జనరల్ సెక్రెటరీలు గా కరెడ్ల యేసుబాబు, పోలినాటి వీవీ సత్యనారాయణ , ముళ్ళ మాధవ్ లు ఎన్నిక కాబడ్డారు. ఏలేశ్వరం యువ మోర్చ ప్రెసిడెంట్ లు గా గరిక నాగు, మహిళా మోర్చ ప్రెసిడెంట్ తమరాల సత్యవతి , ఎస్ సి మోర్చ ప్రెసిడెంట్ ఏడిద వీర నాగు, కిసాన్ యువ మోర్చ ప్రెసిడెంట్ కూరకుల బలరాముడు , ఓ బి సి మోర్చ ప్రెసిడెంట్ అలేటి అనిల్ కుమార్, ఎస్టీ మోర్చ ప్రెసిడెంట్ సూర్ల గంగ రాజు లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులచే చిలుకూరి రాంకుమార్, ఉమ్మిడి వెంకట్రారావు లు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలోపేతం కానుంది అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి తరపున తమ అభ్యర్థులను నిలబెట్టడానికి సిద్ధం చేసుకోవాలని నూతన కమిటీకి సూచించారు. ప్రతి గ్రామంలోనూ బిజెపి నాయకత్వం ఉండాలని గ్రామాల నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

# జర్నలిస్టుల డిమాండ్లను తీర్చాలని కోరుతూ వినత పత్రం

**అమలాపురం పెన్ పవర్, ఆగస్టు 5:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం ఎమ్మెల్యే కెంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల డిమాండ్లను తీర్చాలని కోరుతూ రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ కు జర్నలిస్టులు వినత పత్రం అందించారు. ఆగస్టు5 తేదీన రాష్ట్ర వ్యాప్త కోరికల దినంగా రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్టులకు ఇక్విటేషన్ కార్డులు, పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే తీర్చాలని, 2019 లో 23 వేల జర్నలిస్టులకు ఇక్విటేషన్లు ఉండగా, 9 వేల మందికి మాత్రమే అప్పటి ప్రభుత్వం ఇచ్చింది.కొత్త ఇక్విటేషన్లు ఇవ్వక జర్నలిస్టులు కొన్ని సదుపాయాలు కోల్పోతున్నారని తెలిపారు, వెంటనే ఇక్విటేషన్ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు పనిచేసేలా చూడాలని, ఇండ్ల స్థలాలు పంపిణీ



చేయాలని వినతిపత్రం ను జర్నలిస్టులు ఎమ్మెల్యే దేవ కు అందించారు. ఎమ్మెల్యే దేవ రాజోలు రిపోటర్ ను శాలువాతో సన్మానించి, అభినందించారు.

# వాట్సప్ గవర్నెన్స్ తప్పక వినియోగించుకోవాలి -ఎంపీడీవో రాజు




**ఆలమూరు,పెన్ పవర్, ఆగస్టు 04:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ను తప్పక వినియోగించుకోవాలని ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. మండలంలోని చింతలూరు, పెదపల్ల గ్రామాలలో ఆయన ఆధ్వర్యంలో ప్రజల చేతిలో ప్రభుత్వం (మనమిత్ర)పై ప్రత్యేక అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం వాట్సప్ నెంబరు, క్యూఆర్ కోడ్ వంటి వాటితో యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. దీంతో ప్రభుత్వ రంగ సేవలకు సంబంధించి సుమారు 200 యాప్ లలో లావాదేవీలు, ఫిర్యాదులు, ఇతర అంశాలు వంటివి చేసుకోవచ్చు అన్నారు. ఈ వాట్సఅప్ గవర్నెన్స్ దేశంలోనే మొట్టమొదటిగా మన రాష్ట్రంలోనే ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మార్గాని కరుణ యేసు, ఏడిద సత్య శ్రీ మెహర్ ప్రసాద్, కార్యదర్శులు వి.వేణి, వీరన్న చౌదరి, నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్, వైట్ల గంగరాజు, నాయకులు వైట్ల శేషుబాబు, నెక్కంటి సూర్య ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సంకల్పంతో సాగిన సేవా చైతన్యం





- ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా గిరిజన కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ
- రహదారి దురవస్థపై కాంట్రాక్టర్‌కు వినవించిన గ్రామస్తులు

**రాజవొమ్మంగి పెన్ పవర్, ఆగస్టు 05:**పుట్టినరోజులు హర్షాలకోసం జరుపుకునే రోజులుగా మారిన ఈ కాలంలో కొందరికి మాత్రం అవి సేవకోసం జరగాల్సిన సందర్భాలుగా కనిపిస్తున్నాయి. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శాసనసభ్యుడు, ఎస్.ఆర్.సి సంస్థ మేనేజర్ సురేంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా, ఆయన ఆదేశాల మేరకు మంగళవారం రాజవొమ్మంగి మండలంలోని పలు గ్రామాల్లో సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 516 నేషనల్ హైవే పనులను నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ భరత్ స్వయంగా చేపట్టి, శ్రద్ధగా నిర్వహించారు. మండలంలోని శరభవరం పంచాయతీ పరిధిలోని దాకరాయి సమీపంలోని తెల్లకొండ గ్రామానికి చెందిన 28 మంది గిరిజన కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేయగా, రాజవొమ్మంగి తహసిల్దార్ కార్యాలయం ఎదుట నివసిస్తున్న మరో రెండు నిరుపేద కుటుంబాలకు కూడా ఇది వర్తించింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ

ఇలాంటి అడవివాటిలోకి వచ్చి మాకు అవసరమైనవి అందించారు. మా పిల్లలు చదువుల కోసం బయటకు వెళ్లే మార్గమే లేదు. వర్షం పడితే ఇక్కడి నుండి బయటపడడం అసాధ్యం. సరుకులు తెచ్చుకోవడం చాలా కష్టమవుతోంది. మీరు రహదారి పనులు కూడా చూస్తున్నందున, మా రోడ్డు పరిస్థితిని కూడా చూడగలరేమో అనే ఆశతో మేము ఈ విషయం చెబుతున్నాం అని సున్నితంగా వినవించారు. ఈ కార్యక్రమంలో అనీష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. హంగులు, ఆర్భాటాలకు దూరంగా సేవను కేంద్రంగా చేసుకున్న ఈ కార్యక్రమం, పుట్టినరోజును ప్రజల జీవితాల్లో నిలిచిపోయే సందేశంగా మలిచింది.

## జీడి మామిడి తోటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి-మల్లికార్జునరావు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 5:**జీడి మామిడి రైతులు సస్యరక్షణ చర్యల్లో భాగంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు అన్నారు. గోపాలపురానికి చెందిన రైతు ముప్పన రమణ రెడ్డి జీడి మామిడి తోటను శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ జీడి మామిడి తోటలోని చెట్లకు ఉన్న ఎండుకొమ్మలను,వయస్సు అయిపోయిన కాపు కాయని కొమ్మలను నరికి వేయాలన్నారు. వాటికి బోర్డ్ ఆఫ్ మిశ్రమాన్ని పూయాలన్నారు. అదేవిధంగా జీడి మామిడి తోటల్లో చెట్లకు వేరు పురుగులు ఆశించడం వల్ల అవి మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. వాటి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు తెలిపారు. అలాగే ఉద్యానవన శాఖ ద్వారా ఆయా పంటలకు అందించే రాయితీల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు దేవరపల్లి ఉద్యాన శాఖ అధికారి జి. రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## అవంతి ఫ్యాక్టరీ పై రైతుల ఫిర్యాదు.

- ఏపీ కాలుష్య నియంత్రణ మండలి తనిఖీలు.






**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 5:**మండల పరిధి పెద్దనాపల్లి అవంతి ఫ్రోజన్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి మంగళవారం తనిఖీలు చేపట్టారు.

మే 28న డైరెక్షన్స్ ఆఫ్ ద నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు పెద్దనాపల్లి గ్రామానికి చెందిన మట్ల చిన్ని ఫ్యాక్టరీ కాలుష్యంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

దీంతో రంగంలోకి దిగిన జాతీయ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఫ్రోజెన్ ఫుడ్ కంపెనీ లో పలు విభాగాలను పరిశీలించారు. కంపెనీ నుంచి విడుదలయ్యే నీటి నమూనాలను సేకరించారు. తనిఖీలపై అధికారులు సమాచారాన్ని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థానిక విలేకరులతో చిన్ని మాట్లాడుతూ అవంతి కంపెనీ నుంచి రొయ్యలకు సంబంధించిన వ్యర్థాలను పోలవరం కాలువలోకి విడుదల చేస్తున్నారని పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవంతి కంపెనీ ద్వారా విడుదలయ్యే కాలుష్యానికి అనారోగ్యాలు పాలవుతున్నారని ప్రభుత్వం దీనిపై స్పందించి నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. చుట్టుపక్కల రైతుల పంట పొలాల్లో నీటి నాణ్యత లోపాలు ఉన్నాయని, పంట దిగుబడులు తగ్గాయి ఆరోపించారు.

## నిత్యవసర వస్తువుల సరఫరాలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు-గణేష్

**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 5 :**నిత్యవసర వస్తువుల సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోయినా, అవకతవకలకు పాల్పడ్డ చర్యలు జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ గణేష్ అన్నారు. మంగళవారం ఆయన గోపాలపురం గ్రామ శివారులో ఉన్న నిత్యావసర వస్తువులు సరఫరా చేసే గోదాం ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డు తనిఖీ చేశారు. గోదాం నుండి సకాలంలో చౌక దుకాణాలకు తరలించాలి అని అన్నారు. సరుకుల్లో నాణ్యత లోపించిన ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఆ స్టాక్ ను తిరిగి పంపించేయాలని మండల స్థాయి అధికారులకు తెలిపారు. గుత్తేదారుల నుండి వస్తున్న కందిపప్పు,పంచదార నాణ్యతను పరిశీలించారు. గోదాంలో నాణ్యత లోపించిన కందిపప్పు,చిరిగిపోయిన పంచదార ప్యాకెట్లను పరిశీలించి అవి అలా ఉండడానికి గల కారణాలను అడిగి



తెలుసుకున్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

# ఆదాని కరెంటు మీటర్లను రద్దు చేయండి




వామపక్ష ప్రజాసంఘాల పిలుపు

**టీ నర్సాపురం, పెన్ పవర్,జూలై 5 :**రాష్ట్రంలో ఆదాని విద్యుత్ మీటర్ల వ్యతిరేకంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా టీ నరసాపురం మండలం సిపిఎం సిపిఐ సిపిఎంఎల్ జనశక్తి ఆధ్వర్యంలో మాకొద్దు అంటూ టీ నర్సాపురం పాత పెట్రోల్ బంకు దగ్గర నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో పత్రికలు ఉద్దేశించి ప్రజా సంఘాల నాయకులు సిపిఐ సాగర్ మాట్లాడుతూ పాత మీటర్లు ఉన్నప్పుడు తక్కువ కరెంట్ బిల్లు వచ్చేదని ప్రస్తుతం కరెంట్ బిల్లు మీటర్ల పుణ్యమా అని 1000 రూపాయలు కరెంట్ బిల్లు వస్తుందని షాపుకు 2500,3000 రూపాయలు కరెంట్ బిల్లు వస్తున్నాయని వ్యాపార వర్గాలు మొత్తుకుంటున్నాయని తెలిపారు. జనశక్తి నాయకులు భాస్కర్ మాట్లాడుతూ తక్షణమే ఆదాని మీటర్లను రద్దు చేయాలని రద్దు చేసే పోరాటంలో మేము సైతం తోడుంటామని,కేంద్ర ప్రభుత్వ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలన్నారు. సిపిఎం నాయకులు వెంకటరావు రాష్ట్రంలో వై పాలనలో 80 కి వచ్చిన స్మార్ట్ మీటర్లు 1750 కోట్ల రూపాయలు లంచాలతో ముందుకొచ్చిందని నాటి వైసిపి ఆదా ప్రజలను ముంచుతోందని అప్పటి తెలుగు దేశం నారా లోకేష్ ప్రతిపక్ష పార్టీ ఉండి స్మార్ట్ మీటర్లు పెట్టనివ్వొద్దని పెడితే పగలగొట్టండని పిలుపునిచ్చి ఇప్పుడు అదే స్మార్ట్ మీటర్లు కూటమి ప్రభుత్వం పేరుతో షాప్ లకు,పొలాలకి, ఇళ్ళకి బిగించమని వాళ్లే చెబుతున్నారని ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అధికారం లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడే రెండు నాలుకల ధోరణి వీడి స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీను కొండా రాము, సిపిఐ నాయకులు తాడిగడప జయరాజు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ జన్మదిన వేడుకలు

**కాజులూరు,ఆగస్టు 5 పెన్ పవర్:**గొల్లపాలెం సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ జన్మదినోత్సవాన్ని మంగళవారం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో టిడిపి మండల అధ్యక్షులు చవ్వకల నారాయణమూర్తి, ఆర్యవటం సొసైటీ చైర్మన్ కోట తాత అబ్బాయి, పెంకే అప్పారావు, కొల్లు హనుమంతరావు చౌదరి, ఏడవ క్లస్టర్ ఇంచార్జ్ సలాది సాయిబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకన వాడపల్లి, గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క శ్రీను, అంగర శ్రీను, వనమాడి శ్రీను, తెలుగు యువత మండల అధ్యక్షులు అత్తిలి రమణ,మాత నాగరాజు , నాగార్జున, శ్రీరాం మూర్తి,పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అంగర కృష్ణ ప్రజా జీవితంలో అందిస్తున్న సేవలను గుర్తిస్తూ పలువురు నాయకులు



ప్రసంగించారు. సామాజికంగా ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని, పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమనిఅభిప్రాయపడ్డారు. జన్మదినం సందర్భంగా అంగర కృష్ణనను అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేవస్థానం భూముల రీ సర్వే వేగవంతం చేయండి



రెవెన్యూ దేవాదాయ ధర్మాదాయ అధికారులకు ఆదేశాలు

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 5**: అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన భూముల రీ సర్వే ప్రక్రియను దశలవారీగా వేగవంతం చేసి పూర్తి చేయాలని రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, దేవాదాయ ధర్మాదాయ అధికారులను జిల్లా జా యింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు అంతర్వేది శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవస్థాన భూములు సర్వేపై సమీక్షిస్తూ 895 ఎకరాలలో 139 ఎకరా లు దేవస్థానం ఆధీనంలోనే ఉందని, ఇప్పటివరకు 211 ఎకరాలలో సర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. సరిహద్దులలో రాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆక్రమణల ను నోటీసులు ఇచ్చి 15 రోజులలో చట్టప్రకారం ఆక్రమణదారులను ఖాళీ చేయించాలన్నారు. దేవస్థానం కమిటీ స భ్యులతో సమావేశం నిర్వహించి భూములకు అద్దెలు, లీజుల ధరలు నిర్ణయించాలన్నారు. కొబ్బరి తోటలకు, సరుగుడు తోటలకు ఆదాయ లబ్ధి ఆధారంగా లీజులు నిర్దేశించాలన్నారు. సమయపా లనతో నిర్దేశిత కాల వ్యవధిలో సర్వే నిర్వ హించేలా కార్యా చరణ ప్రణాళిక రూపొందించి సర్వేను పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ కే మాధవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి సత్యనారాయణ, భవాని, సర్వే ఏడి కే ప్రభాకర్, తాసిల్దార్ లో పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పిఎసిఎస్ డైరెక్టర్ సుబ్బారావును ఘనంగా సత్కరించిన యాదవ సంఘం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 5 :**స్థానిక లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో ఏలేశ్వరం పిఎసిఎస్ డైరెక్టర్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన వైభోగుల సుబ్బారావును యాదవ సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సుబ్బారావు మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా రైతు సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. రైతులు సమస్యలు నా దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ గొంప శివకుమార్,కిలాడి శ్రీను,రేఖ గంగాధర్,కోరాడ శివ,దేవర పోతురాజు,ఈపు అప్పారావు,కంచు పోయిన దుర్గాప్రసాద్, కోన గంగాధర్, సంకర రాజు,ఉగ్గిన బుజ్జి,గొలగాని మణికంత, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి






**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 5 :** ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఐజేయు సభ్యుడు రాకుర్తి రాంబాబు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే పురస్కరించుకుని పెద్దాపురం పట్టణంలో జర్నలిస్టులు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని జర్నలిస్టులు స్థానిక మున్సిపల్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు అడపా వెంకట్రావు, మొల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా ఉండే మీడియాపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు అక్రిడేషన్లు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని, అలాగే పింఛన్ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి చవ్వాకుల ఈశ్వరరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి ఉప్పలపాటి చంద్రదాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎలిశెట్టి సత్యన్నారాయణ, జి. సుబ్రహ్మణ్యం, ఎన్.పి.ఎస్. వినాయక్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణం లక్ష్మణరావు, తదితరులు మద్దతు తెలిపారు.

## గోపాలపురంలో జర్నలిస్టుల ర్యాలీ



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్ట్ 5 :**ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గోపాలపురంలో మంగళవారం ప్రింట్,ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యల రోజును పురస్కరించుకొని రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సంఘ నాయకులు తెలిపారు. ముందుగా స్థానిక చెక్పోస్ట్ సెంటర్ నుండి రెవెన్యూ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి తహసీల్దార్ సాంబశివరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మండల పాత్రికేయుల సంఘం అధ్యక్షులు ఆబోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ పత్రికా విలేకర్లు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకి మధ్య వారధి లాంటివారన్నారు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో వీరి కృషి ఎనలేనిదన్నారు. అయితే ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పత్రికేయులు వార్తల సమాచారం కోసం సుదూర ప్రాంతాలకు ఎన్నో ప్రయాసలకు లోనై వెళ్ళే పరిస్థితి అన్నారు. సమాజ అభివృద్ధిలో భాగస్వాములై విశేషంగా సేవలు అందిస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాలు వివక్షత చూపడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి పాత్రికేయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దాసరి రామారావు,కే. మాణిక్యం,అడ్డగర్ల రమేష్,నాగబాబు,సురేష్,దాసరి ఠాగుర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలు మౌనం... వైసీపీలో ఏం జరుగుతోంది ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ విపక్షంలోకి వచ్చిన దగ్గర నుంచి నిశ్శబ్దమే తాండవిస్తోంది. పార్టీ అధినాయకత్వం దిశా నిర్దేశం చేస్తూనే ఉంది. కానీ జిల్లాల్లో మాత్రం నాయకులు మౌన వ్రతం పాటిస్తున్నారు. పార్టీ ఆదేశాలను వారు మొక్కుబడిగా తీసుకుంటున్నారు. వైసీపీ అధినాయకత్వం అయితే మొత్తం 26 జిల్లాలకు అధ్యక్షులను నియమించింది. అంతే కాదు పార్టీ కార్యక్రమాలను ఎక్కడికక్కడ ఎవరికి వారే రూపొందించుకోవాలని సూచించింది. స్థానిక సమస్యల ఆధారంగా ప్రజా సమస్యల మీద నిరంతర పోరాటం చేయాలని కోరింది.

**నిరాశగానే సీన్ ఉందా :**

అయితే వైసీపీ అధినాయకత్వం నమ్మి పార్టీ పదవులు అప్పగించినా కూడా చాలా మంది మాత్రం వాటిని అలంకారప్రాయంగా చూస్తున్నారు అని అంటున్నారు. కొన్ని చోట్ల అయితే అధినాయకత్వం రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపు ఇచ్చినా వాటిని పెద్దగా చేసేందుకు ముందుకు రాలేదని అంటున్నారు. ఎటు చూసినా నిరాశగానే సన్నివేశం కనిపిస్తోంది అని అంటున్నారు. తమ ప్రాంతాలలో బలంగా ఉన్న కూటమి ప్రభుత్వాని ఎదిరించడానికి వైసీపీ నేతలు సిద్ధంగా లేరని అంటున్నారు. పైగా ఎవరికి వారు సొంత వ్యాపారాలు వ్యవహారాలలో బిజీగా ఉన్నారని అంటున్నారు.

**నివేదికలు చేరాయా :**

జిల్లాలలో పార్టీ పరిస్థితి ఎలా ఉందో అని వైసీపీ అధ్యయనం చేయించిన నివేదికలు ఇపుడు అధినాయకత్వం వద్దకు చేరాయని అంటున్నారు. చాలా చోట్ల అయితే జిల్లాల బాధ్యులు చురుకుగా లేరని క్రియాశీలంగా కనిపించడం లేదని నివేదికల సారాంశంగా ఉంది అని అంటున్నారు. దాంతో క్యాడర్ కూడా నిస్తేజంగా ఉందని చెబుతున్నారు. దీంతో వైసీపీ అధినాయకత్వం పూర్తి స్థాయిలో ఆలోచనలో పడినట్లుగా చెబుతున్నారు.

**పూర్తి స్వేచ్ఛ ఇచ్చినా :**

మీకు మీరే పార్టీ యజమానులు. మీదే పార్టీ అని అధినాయకత్వం స్పష్టంగా చెప్పింది. మీరు పార్టీని ముందుకు తీసుకుని వెళ్ళాలి. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉంది. దానిని అందిపుచ్చుకోవాలని కూడా సూచించారు. హైకాండ్ వైపు చూడవద్దని పై నుంచి ఆదేశాలు వచ్చేంతవరకూ ఆగవద్దని కూడా స్పష్టంగానే చెప్పారని అంటున్నారు. పార్టీ కమిటీలు అనుబంధ కమిటీలు అన్నీ పూర్తి చేసి ప్రతీ జిల్లాలో పార్టీని ధీటుగా నిలబెట్టాలని హైకమాండ్ కోరుతోంది. కానీ చాలా చోట్ల అయితే ఇవేమీ పెద్దగా జరగలేదని చెబుతున్నారు.

**భారీ మార్పులు ఖాయమా :**

ఈ నేపథ్యంలో నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్న హైకమాండ్ భారీ మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది అని అంటున్నారు. పార్టీ బాధ్యతల పట్ల పెద్దగా ఆసక్తి లేని వారు చురుకుగా జనంలోకి వెళ్ళలేని వారిని పక్కన పెట్టి అంకితభావంతో పనిచేసే వారికి నిబద్ధతో ఉండేవారికి చోటు కల్పించాలని ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. చాలా జిల్లాల్లో చూస్తే మాజీ మంత్రులు సీనియర్ నేతలకే పార్టీ పగ్గాలు అప్పగించారు. మరి వీరిలో పార్టీ ఆదేశానుసారం పార్టీ నమ్మకం ప్రకారం పనిచేయని వారు ఉంటే కనుక వారిని తప్పించి కొత్తవారికి యువతకు చాన్స్ ఇస్తారని అంటున్నారు.

**గ్రౌండ్ లెవెల్ లో అలా :**

అయితే నాయకత్వాలు ఎంత మార్చినా గ్రౌండ్ లెవెల్ లో రియాలిటీస్ వేరుగా ఉన్నాయని అంటున్నారు. తమ వ్యాపారాలు వ్యవహారాలు వదులుకుని ఎవరూ ముందుకు రాని పరిస్థితి అని అంటున్నారు పైగా కూటమి చేతిలో నాలుగేళ్ళ అధికారం ఉంది. దాంతో ఎదురు నిలిచి గట్టిగా పోరాడితే అనవసర ఇబ్బందులు వస్తాయని భావిస్తున్నారు అని అంటున్నారు. కూటమి ప్రభుత్వం పట్ల అనుకున్నంత వ్యతిరేకత అయితే లేదని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే వైసీపీలో ఎలా ఉంది అంటే అధినేత జగన్ బయటకు వస్తేనే పార్టీ కనిపిస్తోంది. లేకపోతే గప్ చుప్ అన్నట్లుగానే సీన్ ఉంది అని అంటున్నారు.

# గల్లాకు పెద్ద సీటు గ్యారంటీనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో రెండు సార్లు ఎంపీగా గెలిచారు. బలమైన సామాజిక నేపథ్యం ఉంది. రాజకీయంగా కూడా అంగబలం అర్థబలంతో ఉన్న వారు, వైసీపీ ప్రభంజనంలో సైతం 2019 గెలిచిన వచ్చిన ముగ్గురు ఎంపీలలో ఆయన ఒకరు. ఆయనే గల్లా జయదేవ్. గుంటూరు పార్లమెంట్ సీటు నుంచి 2014, 2019లలో గెలిచిన గల్లా జయదేవ్ 2024లో కూడా సీటు గ్యారంటీ. గెలుపు సైతం గ్యారంటీ. కానీ ఆయన తీసుకున్న ఒక షాకింగ్ డెసిషన్ వల్ల ఈ రోజు రాజకీయ త్రాసులో కిందన ఉండాల్సి వస్తోంది అంటున్నారు.

**సెంట్రల్ మినిస్టర్ జస్ట్ మిస్ :**

ఇదిలా ఉంటే గల్లా జయదేవ్ కి కేంద్ర మంత్రి చాన్స్ జస్ట్ మిస్ అని అంటున్నారు. ఆయన కనుక 2024లో పోటీ చేసి ఉంటే పెమ్మసాని చంద్రశేఖర్ స్థానంలో ఆయనే కేంద్ర మంత్రిగా అయి ఉండేవారు అని అంటున్నారు. కానీ రాజకీయంగా లక్ ని ఆయన అలా జార్చుకున్నారు అన చర్చ అయితే ఉంది. ఇవన్నీ పక్కన పెడితే గల్లా జయదేవ్ పొలిటికల్ గా రీ ఎంట్రీ కోసం చూస్తున్నారు అన వార్తా కథనాలు వినిపిస్తున్నాయి

**మనసు మార్చుకున్నారా :**

ఆయన 2024 ఎన్నికల్లో పోటీ చేయను అని ఎన్నికల ముందు ఒక నిర్ణయం తీసుకున్నారు రాజకీయాలకు దూరం అని ప్రకటించారు. దాంతో చాలా మంది ఆశ్చర్యపోయారు. మంచి పొలిటికల్ కెరీర్ ని ఆయన వదిలేసుకుంటున్నారు అని కూడా అనుకున్నారు. మరో వైపు చూస్తే పరిశ్రమలు వ్యాపారాల గురించి ఆలోచించి ఆయన ఈ విధంగా డెసిషన్ కి వచ్చారు అని అంటున్నారు. దాంతో పాటు గత వైసీపీ ప్రభుత్వం తో వెక్స్ అయిపోయి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు.

**తప్పకుండా వస్తున్నారా :**

అయితే తాజాగా మీడియా కంటబడ్డారు. ఈ సందర్భంగా తన మనసులో మాటను బయటపెట్టారు. తప్పకుండా రాజకీయాల్లో రీ ఎంట్రీ ఉంటుందని కూడా స్పష్టం చేశారు. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను అన్నారు. అంటే టీడీపీ పెద్దలు ఆయన రాకకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు అని ప్రచారం సాగుతోంది. బలమైన రాజకీయ నేపథ్యం కలిగిన గల్లా కుటుంబం కనుక ఆయన మరోసారి తన రాజకీయ ఆసక్తిని ప్రదర్శిస్తే టీడీపీ పెద్దలు సుముఖంగానే ఉంటారు అని అంటున్నారు.

**పెద్దల సభకేనా :**

ఇక రాజ్యసభ సీటు మీద గల్లా జయదేవ్ ఫోకస్ పెట్టారు అని అంటున్నారు. 2026లో ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. అందులో నుంచి ఒక దానిని ఆయన ఆశిస్తున్నారు. రెండు సార్లు ఎంపీగా లోక్ సభకు పనిచేసిన అనుభవం తో పాటు వివాదరహితునిగా ఉండడం ఆయనకు కలసి వచ్చే విషయంగా చెబుతున్నారు. అదే విధంగా సూపర్ స్టార్ క్రిష్ణ కుటుంబానికి చెందిన వారు కాబట్టి కూడా ఆయనకు టీడీపీలో ప్రత్యేక స్థానం ఉంటుందని చెబుతున్నారు. దాంతో గల్లా జయదేవ్ మరోసారి పార్లమెంట్ లో పెద్దల సభలో కనిపించే చాన్స్ తప్పకుండా ఉంటుందని అంటున్నారు.

# వేగంగా తిరుగుతున్న భూమి.. అదే జరిగితే అనర్థం తప్పదు అంటున్న శాస్త్రవేత్తలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** మానవ కార్యకలాపాల వల్ల వాతావరణంలో ఎన్నో మార్పులు సంభవిస్తున్నాయి. ఇప్పటికే ప్లాస్టిక్ వాడకం వంటి వాటి వల్ల ఓజోన్ పొర దెబ్బతినడం, వాతావరణంలో భయంకరమైన మార్పులు రావడం, సునామీలు, భూకంపాలు మనం చూస్తూనే ఉన్నాం. అయితే తాజాగా మరో విషయం అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇది చూస్తూ ఉంటే ఏదో ఊహించనిది జరగబోతోందని శాస్త్రవేత్తలు ఆశ్చర్యపోతున్నారు. అసలు విషయం ఏమిటంటే.. భూమి చాలా వేగంగా తిరుగుతోందట. అయితే భూమి తన చుట్టూ తాను తిరగడానికి 24 గంటల సమయం పడుతుంది.అలా ఈ 24 గంటల సమయాన్ని ఒక రోజుగా లెక్కిస్తారు. అయితే ప్రస్తుతం భూమి ఇప్పుడు ఉన్న వేగం కంటే మరింత వేగంగా తిరుగుతోందని తెలియజేస్తున్నారు. అంతేకాదు భూమి ఇలా ఫాస్ట్ గా తిరగడం వల్ల ఒక రోజులో కొంత వ్యవధి తగ్గుతోందని అంటున్నారు. మరి భూమి ఇలా వేగంగా తిరిగితే మానవాళికి ఏదైనా ముప్పు ఉందా ? శాస్త్రవేత్తలు ఎందుకు ఆందోళన పడుతున్నారు? అనేది ఇప్పుడు చూద్దాం. శాస్త్రవేత్తలు ఎప్పుడూ ఏదో ఒక ప్రయోగం చేస్తూనే ఉంటారు. అందులో భాగంగా తాజాగా భూమిపై చేసిన ఓ పరిశోధనలో షాకింగ్ విషయం తేలింది. అదేంటంటే భూమి వేగంగా తిరగడం వల్ల రోజులో కొంత టైమ్ కోతకు గురవుతుందని తెలియజేశారు. అయితే దీనివల్ల రోజుల సమయం తగ్గుతోందని చెబుతున్నారు.అంటే ఒక రోజులో 1.3 నుండి 1.5 మిల్లీసెకండ్లు తగ్గుతుందట.అయితే ఈ తక్కువ సమయం మన రోజువారి పనులకు ఎలాంటి ఆటంకం కలిగించకపోయినప్పటికీ సైంటిస్టులు మాత్రం ఈ పరిణామంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

ఎందుకంటే ఇది ఇలాగే కొనసాగితే ముందు ముందు అనర్థాలు తప్పవని అంటున్నారు. అయితే ఇంతకుముందు జూలై నెలలో 9, 22 ఈ రెండు రోజుల్లో కొన్ని మిల్లీ సెకండ్లు తగ్గాయి. ఇక తాజాగా ఈరోజు అనగా ఆగస్టు 5న కూడా మరొకసారి రోజులో 1:25 మిల్లీ సెకండ్లు తగ్గాయి. అయితే భూమి ఇంత ఫాస్ట్ గా తిరిగితే అటామిక్ క్లాక్, సోలార్ టైం మధ్య తేడా ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భూమి వేగంగా తిరగడం గురించి అంతర్జాతీయంగా ఒక చర్చ నడుస్తోంది. 2035 నాటికి నెగిటివ్ లీప్ సెకండ్ ని తీసివేయాలని చర్చించుకుంటున్నారట. కానీ ఇలా తీసివేస్తే కొత్త సమస్యలు తలెత్తుతాయని సైంటిస్టులు అంటున్నారు. గతంలో అంటే 1972 సంవత్సరంలో 27 పాజిటివ్ లీప్ సెకండ్ లను యాడ్ చేశారు. దానివల్ల అప్పట్లో ఎన్నో ఇబ్బందులు తలెత్తాయి.

భూమి వేగం పెంచడానికి కారణం ఏంటంటే..చంద్రుడు భూమధ్యరేఖకు దూరంగా ఉన్నప్పుడు చంద్రుడి గురుత్వాకర్షణ ప్రభావం భూమిపై తక్కువగా ఉంటుంది.దీనివల్ల భూమి ఫాస్ట్ గా తిరుగుతుంది అని తెలుస్తోంది. అలా ఇప్పటికే జూలై 9,22వ తేదీలలో కూడా ఇలాగే జరిగింది. తాజాగా ఆగస్టు 5న కూడా జరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ రోజున 1.66 సెకండ్ల సమయం తగ్గనుంది అని సమాచారం.

# ఇదేం దరిద్రం.. భారతీయ ప్రతిభావంతురాలి బొట్టుపై ట్రోల్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో ఉన్నత పదవికి ఎన్నికైన భారతీయ మూలాలున్న ప్రతిభావంతురాలిని ప్రశంసించాల్సింది పోయి, ఆమె నుదుటిపై బొట్టు పెట్టుకుందని విమర్శించడం, ట్రోల్ చేయడం చాలా బాధాకరమైన విషయం. ఇది ఒక వ్యక్తి ప్రతిభను కాకుండా, ఆమె జాతి, రంగు, ఆచారాలను చూసి విమర్శించే సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం.

**మధుర శ్రీధరన్ ప్రతిభకు ప్రతీక**

ఒహైయో రాష్ట్ర 12వ సోలిసిటర్ జనరల్‌గా నియమితులైన మధుర శ్రీధరన్, భారతీయ మూలాలున్నప్పటికీ అమెరికాలో పుట్టి పెరిగిన వ్యక్తి. ఆమె ఎంఐటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ఎన్‌వైయు ) స్కూల్ ఆఫ్ లాలో జ్యూరిస్ డాక్టర్ పట్టా పొందారు. ఆమెకున్న అపారమైన ప్రతిభ, వాదన నైపుణ్యం ఆమెను ఈ ఉన్నత స్థాయికి చేర్చాయి.

**ట్రోల్స్‌కు కారణం బొట్టేనా?**

ఆమె నియామకం గురించి అటార్నీ జనరల్ కార్యాలయం అధికారికంగా ట్వీట్ చేసిన వెంటనే, సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. కొందరు "ఒక భారతీయురాలిని సొలిసిటర్ జనరల్‌గా ఎందుకు నియమించారు?" అని ప్రశ్నించగా, మరికొందరు "బొట్టు పెట్టుకుని వచ్చిందంటే ఇది అమెరికా దౌర్భాగ్యం" అని, "ఇండియన్స్ ఉద్యోగాలు ఎలా లాక్కుంటున్నారు!" అని తీవ్రంగా విమర్శించారు.

**అటార్నీ జనరల్ గట్టి సమాధానం**

ఈ విమర్శలపై ఒహైయో అటార్నీ జనరల్ డేవ్ యోస్ట్ స్పందిస్తూ, "ఆమె అమెరికాలోనే పుట్టింది. ఆమె అమెరికా పౌరురాలు. అద్భుతమైన న్యాయవాది. సోలిసిటర్ జనరల్ పదవికి ఆమె సరైన అభ్యర్థి. ఆమె బొట్టు, రంగు, పేరుతో మీకు ఇబ్బంది ఉంటే, సమస్య ఆమెలో కాదు... మీ ఆలోచనల్లోనే ఉంది!" అని ఘాటుగా బదులిచ్చారు.

**మనం గ్రహించాల్సిన విషయం**

ఈ సంఘటన అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఇంకా జాతి వివక్ష భావాలు ఉన్నాయని మరోసారి రుజువు చేసింది. నుదుటిపై బొట్టు పెట్టుకోవడం ఒక వ్యక్తిగత ఆచారం, సాంస్కృతిక చిహ్నం. దానిని ఆధారంగా చేసుకుని ఒక ప్రతిభావంతురాలిని విమర్శించడం మూర?పు చర్య. సమాజం అభివృద్ధి చెందాలంటే, వ్యక్తి సామర్థ్యం, అంకితభావం, ప్రతిభలే ముఖ్యమైనవి. బొట్టు పెట్టుకుందని, భారతీయురాలని ఒక ప్రతిభావంతురాలిని చిన్నచూపు చూడటం చాలా తప్పుడు ఆలోచన.మధుర శ్రీధరన్ తన ప్రతిభ, నైతికతతో ఈ పదవిని గౌరవిస్తూ, ట్రోల్స్‌కు తగిన సమాధానం చెప్పాలని ఆశిద్దాం.

# క్లౌడ్ బరెస్ట్ : ఉత్తరాఖండ్ లో వినాశనం..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాఖండ్‌లో మరోసారి ప్రకృతి విలయం సంభవించింది. ఉత్తర కాశీ జిల్లాలో కుండపోత వర్షాల కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగి ప్రవహించడంతో ధరాలీ, ఖీర్‌గడ్ గ్రామాలు పూర్తిగా నీట మునిగాయి. ఈ హఠాత్తుగా సంభవించిన ప్రకృతి విపత్తులో వందలాది ఇళ్లు, హొటళ్లు, దుకాణాలు ధ్వంసమయ్యాయి.

**భీకర వరదల్లో నలుగురు మృతి, 60 మంది గల్లంతు**

ఈ విపత్తులో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. 60 మందికి పైగా గల్లంతయ్యారు. దీంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇంకా పలువురు మట్టి, శిథిలాల కింద చిక్కుకుపోయి ఉండొచ్చని భయపడుతున్నారు. నదిలో వచ్చిన అకస్మాత్తు వరదల వల్ల ఇళ్లు, రహదారులు కొట్టుకుపోయాయి. రోడ్లన్నీ మట్టితో, రాళ్లతో నిండిపోయాయి.

**సహాయక చర్యల్లో నిమగ్నమైన బృందాలు**

సమాచారం అందిన వెంటనే సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు మొదలుపెట్టాయి. వరదల్లో గల్లంతైన వారి కోసం గాలింపు ముమ్మరంగా కొనసాగుతోంది. పర్వతాల నుంచి సునామీలా దూసుకొచ్చిన వరద నీరు ప్రజల్లో భయాందోళనలు సృష్టించింది. ప్రస్తుతం సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి.

**సీఎం ధామి స్పందన, కేంద్రం భరోసా**

ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పరిస్థితిని సమీక్షిస్తూ సీనియర్ అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నారు. "ధరాలీలో జరిగిన నష్టం చూసి చాలా బాధ కలిగింది. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాం. వారికి అన్ని విధాలా సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటాం" అని ఆయన అన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి ధామికి ఫోన్ చేసి వరద పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం తరఫున అన్ని రకాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలను కాపాడటమే మా మొదటి ప్రాధాన్యత. కేంద్రం అన్ని విధాలా రాష్ట్రానికి అండగా ఉంటుంది" అని ట్వీట్ చేశారు.

ఇదిలా ఉండగా, వాతావరణ శాఖ మరో కొన్ని రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదుల వద్దకు వెళ్లకూడదని అధికారులు సూచించారు.

## అప్పుడు గాటింగ్.. ఇప్పుడు బ్రూక్: టాప్ ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లాండ్ జట్టును ముంచేశారు



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఒక చెత్త షాట్ మ్యాచ్ పై ఎంత తీవ్ర ప్రభావం చూపుతుందనే విషయం చాలా సార్లు రుజువైంది. అప్పటివరకు క్లిష్ట పరిస్థితిలో ఒత్తిడి తట్టుకొని ఆడి జట్టును విజయతీరాలకు తెచ్చిన ఆటగాళ్లు తన తప్పుడు షాట్ సెలక్షన్ తో ఔటయ్యి జట్టు ఓటమికి కారణమవుతారు. టీమిండియాతో ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్టులో ఇంగ్లాండ్ ఓటమిని ఎవరూ ఊహించి ఉండరు. జట్టు అప్పటికే మూడు వికెట్ల నష్టానికి 301 పరుగులు చేసి విజయం దిశగా దూసుకెళ్తుంది. మరో 73 పరుగులు చేస్తే ఇంగ్లాండ్ మ్యాచ్ గెలవడంతో పాటు సిరీస్ కైవసం చేసుకుంటుంది. హ్యారీ బ్రూక్ (111) సెంచరీతో మ్యాచ్ ను పూర్తిగా ఇంగ్లాండ్ వైపుకు మళ్ళించాడు. రూట్ తో కలిసి నాలుగో వికెట్ కు 195 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి భారత జట్టుకు చెమటలు పట్టించాడు. సిరాజ్ క్యాచ్ మిస్ చేయడంతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఈ ఇంగ్లాండ్ యువ బ్యాటర్ వన్డే ఫార్మాట్ తరహాలో ఆడుతూ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. బ్రూక్ ఆట తీరుకు భారత ఆటగాళ్ల వద్ద సమాధానం లేకుండా పోయింది. అయితే బ్రూక్ ఆడిన చెత్త షాట్ కారణంగా ఇంగ్లాండ్ పతనం ప్రారంభమైంది. ఆకాష్ దీప్ బౌలింగ్ లో ముందుకు వచ్చి ఒక లూజ్ షాట్ ఆడితే టైమింగ్ కుదరక కవర్స్ లో క్యాచ్ వచ్చింది.

బ్రూక్ వికెట్ భారత జట్టుకు ఫుల్ జోష్ ఇచ్చింది. టీ విరామం తర్వాత బెతేల్, రూట్ వికెట్లు పడ్డాయి. చివరి రోజు సిరాజ్ విజృంభించి ఇంగ్లాండ్ పరాజయానికి కారణమయ్యాడు. బ్రూక్ మంచి ఇన్నింగ్స్ ఆడినా అతని చెత్త షాట్ జట్టు ఓటమికి కారణమైంది. 1987 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లోనూ ఇంగ్లాండ్ జట్టుకు ఇదే సీన్ జరిగింది. ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 253 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఛేజింగ్ లో ఆరంభంలోనే ఓపెనర్ టిమ్ రాబిన్సన్ వికెట్ కోల్పోయినప్పటికీ.. గ్రాహం గూచ్ (35), బిల్ అథే (58) ఇంగ్లాండ్‌ను నిలబెట్టారు. కెప్టెన్ గాటింగ్ 45 బంతుల్లోనే 41 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ 2 వికెట్లను 135 పరుగులు చేసి పటిష్ట స్థితిలో నిలిచింది. విజయం దిశగా వెళ్తున్న ఇంగ్లాండ్ ను కెప్టెన్ గాటింగ్ ఒక అనవసర షాట్ తో జట్టు ఓటమికి కారణమయ్యాడు. అలెన్ బోర్డర్ లాంటి పార్ట్ టైం బౌలర్ వేసిన బంతిని రివర్స్ స్వీప్ ఆడే ప్రయత్నంలో ఔటయ్యాడు. వాస్తవానికి ఆ సమయంలో గాటింగ్ ఆ షాట్ ఆడాల్సిన అవసరం లేదు. కానీ చెత్త షాట్ ఆడి వికెట్ పోగొట్టుకోవడంతో మ్యాచ్ లో ఆస్ట్రేలియా విజయం సాధించింది. తాజాగా ఇండియాపై బ్రూక్ చెత్త షాట్ ఇంగ్లాండ్ ఓటమికి కారమైంది.

## ఈ లాజిక్ ఎక్కడ పట్టారు బాస్.. వింత సెంటిమెంట్‌తో బుమ్రాపై నెటిజన్స్ ట్రోలింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై ఇంగ్లాండ్ టూర్ కు ముందు భారీ అంచనాలు ఉన్నాయి. ఇంగ్లాండ్ తో జరగబోయే ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు బుమ్రా కీలకమని.. ఈ పేసర్ ను కాపాడుకుంటూ వచ్చారు. అంచనాలకు తగ్గట్టుగానే బుమ్రా తాను ఆడిన మూడు టెస్టుల్లో రాణించాడు. మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు పక్కనపెడితే లీడ్స్, లార్డ్స్ లో 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇప్పుడు ఒక కొత్త సెంటిమెంట్ టీమిండియా ఫ్యాన్స్ ను వింత అనుభవానికి గురి చేస్తోంది. అదేంటో కాదు బుమ్రా భారత టెస్ట్ జట్టులో ఉంటే మన జట్టు గెలవడం కంటే ఎక్కువగా ఓడిపోతుంది.

అదే సమయంలో బుమ్రా ఆడని మ్యాచ్ ల్లో భారత జట్టు టెస్టుల్లో అద్భుత విజయాలను సాధిస్తూ వచ్చింది. తాజాగా ఇంగ్లాండ్ తో ముగిసిన 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను ఇండియా 2-2 తో సిరీస్ సమం చేసింది. ఇండియా గెలిచిన రెండు టెస్టుల్లో బుమ్రా లేకపోవడం విశేషం. బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో రెండు మ్యాచ్ ల్లో ఓడిపోగా.. ఒక మ్యాచ్ డ్రా అయింది. అంతకముందు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా 5 టెస్ట్ మ్యాచ్ లాడితే టీమిండియా కేవలం ఒక మ్యాచ్ లోనే గెలిచింది. దీంతో ఇప్పుడు బుమ్రాపై సరదాగా సోషల్ మీడియాలో ట్రోలింగ్ సాగుతోంది. బుమ్రా తప్పుకొని టీమిండియాకు విజయాన్ని అందించాడని ఒక నెటిజన్ కామెంట్ చేశాడు. కొంతమందైతే టీమిండియా టెస్ట్ మ్యాచ్ లు గెలవాలంటే బుమ్రాకు మరింత రెస్ట్ అవసరమని కామెంట్ చేస్తున్నారు. బుమ్రా టీమిండియా తరపున ఇప్పటివరకు 48 టెస్టులు ఆడాడు. వీటిలో భారత్ 20 మ్యాచ్ ల్లో గెలిస్తే మరో 23 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. 2018లో బుమ్రా అరంగేట్రం చేసినప్పటి నుండి బుమ్రా ఆడని 28 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఇండియా ఐదు మాత్రమే ఓడిపోయింది. 20 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. మరో మూడు డ్రాగా ముగిశాయి. ఇప్పటికే ఆడిన మూడు టెస్టుల్లో బుమ్రా.. ఎడ్జ్ బాస్టన్, ఓవల్ టెస్ట్ లకు దూరమయ్యాడు. తొలి టెస్టుతో పాటు లార్డ్స్, మాంచెస్టర్ టెస్టులో బరిలోకి దిగాడు. 31 ఏళ్ల బుమ్రా మొదటి మూడు టెస్టలలో 119.4 ఓవర్లు బౌలింగ్ చేసి 14 వికెట్లు పడగొట్టాడు. హెడింగ్లీ, లార్డ్స్‌లో ఐదు వికెట్ల హాల్ ఉన్నాయి. లీడ్స్‌లో 43.4 ఓవర్లు బౌలింగ్ చేసి ఐదు వికెట్లు తీశాడు. లార్డ్స్‌లో మూడో టెస్టుకు తిరిగి వచ్చిన బుమ్రా 43 ఓవర్లు బౌలింగ్ చేసి ఏడు వికెట్లు పడగొట్టాడు. మాంచెస్టర్ టెస్టులో 33 ఓవర్లలో 112 పరుగులు సమర్పించుకున్న బుమ్రా రెండు వికెట్లు తీసుకున్నాడు.

## కెప్టెన్‌గా రషీద్ ఖాన్.. ఆసియా కప్‌కు ఆఫ్ఘనిస్తాన్ ప్రిలిమినరీ స్క్వాడ్ ప్రకటన..



**హైదరాబాద్ పెన్ పవర్:** యూఏఈ వేదికగా వచ్చే నెలలో జరగనున్న ఆసియా కప్ కోసం ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తమ ప్రిలిమినరీ స్క్వాడ్ ను ప్రకటించింది. 22 మందితో కూడిన ప్రాబబుల్స్ ను మంగళవారం (ఆగస్టు 5) ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు రిలీజ్ చేసింది. ఈ జట్టుకు రషీద్ ఖాన్ కెప్టెన్సీ చేయనున్నాడు. ఈ కాంటినెంటల్ ఈవెంట్ సెప్టెంబర్ 9 నుండి 26 వరకు జరగనుంది. ఆసియా కప్ కంటే ముందు ఆఫ్ఘనిస్తాన్ షార్జా వేదికగా పాకిస్థాన్, యూఏఈ లతో ట్రై సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆసియా కప్ కు సన్నాహకంగా ఉపయోగపడుతుంది.

స్క్వాడ్ లో ఎంపికైన ఆటగాళ్లు ట్రై-సిరీస్, ఆసియా కప్‌కు ముందు రెండు వారాల ప్రాక్టీస్ ప్రారంభించనున్నారు. స్క్వాడ్ లో ఎంపికైన ఆటగాళ్లలో ఎక్కువ మంది ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌లో జరిగిన డొమెస్టిక్ టీ20 టోర్నీ ష్పగీజా క్రికెట్ లీగ్‌లో ఆడిన వారే ఉండడం విశేషం. ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 7 వరకు జరిగే టీ20 ట్రై-సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, పాకిస్తాన్‌లతో ఆడనుంది. ఈ మూడు జట్లు ఆసియా కప్ లో కూడా ఆడుతుండడం వీరికి ప్రాక్టీస్ గా ఉపయోగపడనుంది. ఆసియా కప్ లో ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్ బి లో ఉంది. బంగ్లాదేశ్, శ్రీలంక, యూఏఈ జట్లు కూడా ఇదే గ్రూప్ లో ఉన్నాయి. ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్ తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 9న హాంకాంగ్‌తో ఆడనుంది. సెప్టెంబర్ 16, 18 తేదీల్లో వరుసగా బంగ్లాదేశ్.. శ్రీలంకతో తలపడనుంది. ఈ టోర్నీ లీగ్ మ్యాచ్ లన్నీ అబుదాబిలో జరగనున్నాయి.

**ఆసియా కప్ కు 22 మంది ఆఫ్ఘనిస్తాన్ ప్రిలిమినరీ స్క్వాడ్:**

రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సెడిఖుల్లా అటల్, వఫివుల్లా తారఖిల్, ఇబ్రహీం జద్రాన్, దర్విష్ రసూలీ, మహ్మద్ ఇషాక్, రషీద్ ఖాన్ (కెప్టెన్), మహ్మద్ నబీ, షర్మాత్ నబీ, షర్మాత్ నబీ, నంగ్యాల్ ఖుద్రోతి ఒమర్జాయ్, గుల్బాదిన్ నైబ్, ముజీబ్ జద్రాన్, అల్లా గజన్‌ఫర్, నూర్ అహ్మద్, ఫజల్ హక్ ఫరూఖీ, నవీన్ ఉల్ హక్, ఫరీద్ మాలిక్, సలీమ్ సఫీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, బషీర్ అహ్మద్

# ఆ మూడు రిలీజ్లకు అదే మాట!



నిధి అగర్వాల్ యొక్క చీర శైలి కొత్త జాతి ఫ్యాషన్ లక్ష్యాలను నిర్దేశిస్తుంది



ఇటీవలే పాన్ ఇండియాలో రిలీజ్ అయిన %-%మహావతార్ నరసింహ%-% మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రానికి బ్రహ్మరధం పడుతున్నారు. రిలీజ్ అయి పది రోజులు గడిచినా ఇప్పటికీ థియేటర్లు హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఇప్పటికే చిత్రం వంద కోట్ల క్లబ్ లో కూడా చేరిపోయింది. మహాభారతం, భాగవతం కాన్సెప్ట్ ఆధారంగా యానిమేషన్ పాత్రలతో ప్రేక్షకులకు కనెక్ట్ చేయడంలో మేకర్స్ వంద శాతం సక్సెస్ అయ్యారు. సాధారణంగా ఇలాంటి కాన్సెప్ట్ ని యానిమేషన్ గా రూపొందించి రిలీజ్ చేయడం అన్నది పెద్ద సాహసమే.

**బోర్ కొట్టని కంటెంట్**

ఎందుకంటే ఇలాంటి చిత్రాలకు ఆదరణ తక్కువగా ఉంటంది. చిన్న పిల్లలే ఇలాంటి చిత్రాలకు కనెక్ట్ అవుతారు ? అన్న మాటను మహావతార్ నరసింహ బ్రేక్ చేసింది. కంటెంట్ ఉంటే ? కటౌట్ తో పనిలేదు అన్నట్లు అన్ని వర్గాల ప్రేక్షకులకు ఈ చిత్రం కనెక్ట్ అయింది. హిందు ధర్మం కాన్సెప్ట్ ను ఎంతో తెలివిగా కనెక్ట్ చేసారు. తీసుకున్న పాత్రల్లో గొప్ప ఎమోఎషన్ పండించడంతోనే ఇది సాధ్యమైంది. రెండున్నర గంటల పాటు ఎలాంటి బోర్ పీల్ అవ్వకుండా కథాంశాన్ని ఎంతో ఎంగేజింగ్ గా చెప్పారు.

**ఆ సినిమాపైనా అదే అంచనా**

తెలుగు ప్రేక్షకుల నోట ఇప్పుడు మహావతార్ మాటే వినిపిస్తుంది. సనాతన ధర్మం పరిరక్షణ కొరకై అంటూ జనాలంతా మాట్లాడుకుంటున్నారు. మరి ఇదే మాట అప్ కమింగ్ రిలీజ్ విషయంలోనూ బలంగా విని పించే అవకాశం ఉంది. ఇంతకీ ఏంటా సినిమాలంటే? వివరాల్లోకి వెళ్లాల్సిందే. నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను - అఖండ - కు సీక్వెల్గా - అఖండ 2%-% తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా కూడా హిందు ధర్మం శివుడి కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. శివుడి పాత్ర స్ఫూర్తితోనే బోయపాటి బాలయ్య పాత్రను తనదైన ట్రీట్ మెంట్ తో తీర్చి దిద్దుతున్నాడు.

**ఉత్తరాదిన బాలయ్య మార్క్**

ప్రత్యేకించి ఈ సినిమాపై ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ అంచనాలున్నాయి. %-%అఖండ%-%తోనే బాలయ్య నార్త్ కి కనెక్ట్ అయిపోయారు. ఈ నేపథ్యంలో అక్కడ అంచనాలను దృష్టిలో పెట్టుకుని పాత్రను ఆద్యంతం ఆసక్తికరంగా మలుస్తున్నారు. మరోవైపు కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయా దర్శకత్వంలో తెరకెక్కిస్తోన్న %-%కాంతార 2%-%పైనా అంచనాలు అదే స్థాయిలో ఉన్నాయి. హిందు దేవతల కాన్సెప్ట్ ఆధారంగానే తెర కెక్కుతోంది. దైవ నృత్యం - భూత కోలం , స్థానిక దేవతల గురించిన కాన్సెప్ట్ ఇది. వాటికి సంబంధించి వివిధ ఆహార్యాల్లో రిషబ్ శెట్టి కనిపించనున్నాడు. దీంతో ఆ పాత్రలు ఎలా ఉంటాయి? అన్న దానిపై సర్వత్రా చర్చ నడుస్తోంది.

**తెలిసిన రామాయణం చెప్పేదెలా!**

అలాగే బాలీవుడ్ లో నితిష్ తివారీ ప్రతిష్టాత్మకంగా %-%రామాయణ్%-% తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. రామా యణం అంటే ప్రజలందరికీ తెలిసిన కథ. దీంతో ఆ కథను నితీష్ ఎలా ఎగ్జిక్యూట్ చేస్తున్నాడు? రామా యణంలో పాత్రలను ఎలా ఆవిష్కరించబోతున్నారు? అన్నదే హాట్ టాపిక్. ఈ జనరేషన్ యువతకు రామాయణాన్ని ఎలా కనెక్ట్ చేస్తారు? అన్నది మరో ఇంట్రెస్టింగ్ అంశం. అలా ఈ మూడు చిత్రాలు హిందు ధర్మం తో ముడిపడిన చిత్రాలగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో జనాలు వాటి గురిం చి చర్చించడం ఎక్కువైంది. ఈ మూడు చిత్రాలు 2025-26 లో రిలీజ్ కానున్నాయి.

## రవితేజ సినిమాలో ఆశికా రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com